APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 20-03-2025 | సంపుటి : 15 | సంచిక : 236 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు 2లో



క్షేమంగా చేరిన సునీతా విలియమ్స్ 2లో

# బీసీలకు బిస్కెట్!

## బడ్జెట్‌లో దక్కని తగిన ప్రాధాన్యం

- బీసీ సంక్షేమానికి రూ.11,405 కోట్లే కేటాయింపు
- దళితులకు అధికంగా రూ.40,232 కోట్ల నిధులు
- బడ్జెట్ మొత్తంగా రూ.3,04,965 కోట్లు
- మూలధన వ్యయం రూ.36,504 కోట్లు
- రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు
- మహాలక్ష్మి పథకం రూ.5,005 కోట్లు
- రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన భట్టి విక్రమార్క

**హైదరాబాద్- నీలగిరివార్త :**

తెలంగాణ బడ్జెట్‌లో బీసీలకు తగినంత ప్రాధాన్యం దక్కలేదనే వాదనలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర బడ్జెట్ మొత్తం రూ.3,04,965 కోట్లు కాగా, బీసీ సంక్షేమానికి కేవలం రూ.11,405 కోట్లే కేటాయించడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర జనాభాలో అధిక శాతం కలిగిన బీసీ వర్గాలపై ప్రభుత్వం చిన్నచూపు చూసిందనే అభిప్రాయాలు వెల్లడవుతున్నాయి. ఇక బడ్జెట్‌లో దళితుల సంక్షేమానికి కాంగ్రెస్ సర్కారు అధిక ప్రాధాన్యం కల్పించింది. ఎస్సీల సంక్షేమానికి రూ.రూ.40,232 కోట్ల నిధులు కేటాయించి, దళిత పక్షపాతినని నిరూపించుకునే ప్రయత్నం చేసిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక వ్యవసాయ రంగానికి కూడా ప్రభుత్వం పెద్దపీట వేసింది. వ్యవసాయశాఖకు రూ.24,439 కోట్లు కేటాయించింది. పంచాయతీరాజ్ శాఖకు రూ.31,605 కోట్లు కేటాయించిన ప్రభుత్వం.. విద్యాశాఖకు రూ.23,108 కోట్లు సమకూర్చేలా నిర్ణయించింది. అయితే, రాష్ట్రంలో విద్యారంగానికి మొత్తం బడ్జెట్‌లో 20శాతం నిధులు కేటాయించాలని డిమాండ్లు వెల్లువెత్తగా, బడ్జెట్‌లో కేటాయింపులపై పలు విద్యార్థి సంఘాలు ఆగ్రహం వెలిబుచ్చుతున్నాయి.

**మూడోసారి భట్టి బడ్జెట్..**

అసెంబ్లీలో డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి



విక్రమార్క వరుసగా మూడోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2025-26 వార్షిక బడ్జెట్‌ను బుధవారం శాసనసభలో ప్రవేశపెట్టారు. మొత్తం రూ. 3,04,965 కోట్లతో బడ్జెట్‌ను రూపొందించారు. అలాగే 2024-25 తెలంగాణ తలసరి ఆదాయం రూ.3,79,751 కోట్లు కాగా.. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లుగా ఉంది. మూల వ్యయం రూ.36,504 కోట్లుగా ఉంది. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది ఫిబ్రవరిలో తొలిసారిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. అయితే ఈ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసింది. అన్ని రంగాల సంక్షేవ-ంమే తమ ధ్యేయంగా ముందుకు సాగినట్లు భట్టి పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులకే కాకుండా ఇతర రంగాల వారికి కూడా అధిక బడ్జెట్‌ను కేటాయించినట్లు ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క తన ప్రసంగంలో వెల్లడించారు.

**మెగా మాస్టర్ ప్లాన్..**

రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు మెగా మాస్టర్ ప్లాన్ 2050 రూపొందించినట్లు ఆర్థిక మంత్రి భట్టి పేర్కొన్నారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే

మిగతా 2వ పేజీలో...

### ఏ రంగానికి ఎంత?

రైతు భరోసా: రూ. 18,000 కోట్లు.
వ్యవసాయం : రూ.24,439 కోట్లు
ఇందిరమ్మ ఆత్మీయభరోసా : రూ.12వేలు
ఇందిరమ్మ ఇళ్ల పథకం :రూ.22,500 కోట్లు
క్రీడారంగం : రూ.465 కోట్లు
అటవీ పర్యావరణం : రూ.1023 కోట్లు
దేవాదాయ శాఖ : రూ.190 కోట్లు
హోంశాఖ : రూ.10,188 కోట్లు
చేనేత : రూ.371 కోట్లు
మైనారిటీ సంక్షేమం : రూ.3591 కోట్లు
పరిశ్రమల శాఖ : రూ.3527 కోట్లు
ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ : రూ.774 కోట్లు
విద్యుత్ శాఖ : రూ.21,221 కోట్లు
వైద్యం, ఆరోగ్యం : రూ.12,393 కోట్లు
మున్సిపల్ పట్టణాభివృద్ధి : 17,677 కోట్లు
నీటి పారుదల శాఖ : రూ. 23,373 కోట్లు
రోడ్లు, భవనాల శాఖ : రూ. 5907 కోట్లు
పర్యాటక శాఖ : రూ.775 కోట్లు
ఎస్సీ సంక్షేమం : రూ.40,232 కోట్లు
ఎస్టీ సంక్షేమం : రూ.17,169 కోట్లు
బీసీ సంక్షేమం : రూ.11,405 కోట్లు
పంచాయతీరాజ్ : రూ.31,605 కోట్లు
మహిళా శిశు సంక్షేమం : రూ.2862 కోట్లు
పశుసంవర్ధక శాఖ : రూ.1674 కోట్లు
పౌరసరఫరాల శాఖ : రూ.5734 కోట్లు
విద్యాశాఖ : రూ.23,108 కోట్లు



## పెనంలో నుంచి పొయ్యిలో పడ్డ జనం

- బడ్జెట్ ఆరు గ్యారెంటీలను విస్మరించింది
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు

2లో



## బడ్జెట్ పేరుతో ప్రజలను దారుణంగా మోసం

- పొంతన లేని కేటాయింపులతో గారడీ
- 6 గ్యారంటీలకు పాతరేసేలా బడ్జెట్
- కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు

2లో



## బడ్జెట్‌లో ప్రవచనాలు ఎక్కువ పైసలు తక్కువ

2లో

# ఢిల్లీకి మూటలు మోసే బడ్జెట్

- నెగెటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయింది
- అంకెలు ఎందుకు ఆగమాయ్యాయో చెప్పు
- బడ్జెట్‌పై ఘాటు విమర్శలు చేసిన కెటీఆర్

**హైదరాబాద్ - నీలగిరివార్త :**

ఒక్క మాటలో ఈ బడ్జెట్ గురించి చెప్పాలంటే.. ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్‌లా ఉందని అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు గుప్పించారు. నీ తెలివి తక్కువ తనం వల్ల, నెగెటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయిందని సిఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి నేరుగా విమర్శలు చేశారు.మీడియా ముందు రంకెలు వేయడం కాదు.. అంకెలు ఎందుకు ఆగమాయ్యాయో చెప్పు. గత బడ్జెట్ సందర్భంగా చెప్పినట్లు మీ బడ్జెట్ అంచనాలకు ఎందుకు చేరుకోలేకపోయింది. నమ్మి ఓట్లేసిన పాపానికి 4 కోట్ల మందిని ముంచిన బడ్జెట్ ఇది అంటూ విమర్శలు చేశారు.. పదేండ్ల ప్రగతి రథచక్రానికి పంక్చర్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇది. రేవంత్ రెడ్డి అసమర్థతకు, చేతగానితనానికి నిలువుటద్దం ఈ బడ్జెట్. వీరి అసమర్థతత, చేతకాని తనం వల్ల ఆకాశం నుంచి పాతాళం వైపు ఆర్థిక వ్యవస్థ పోతున్నదంటే కచ్చితంగా బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకోవాలి. కేసీఆర్ ఏడాదికి రూ. 40 వేల కోట్ల అప్పు జేస్తే రంకెలు వేశారు. కానీ ఇవాళ ఒక్క ఏడాదికి లక్షా

మిగతా 2వ పేజీలో...



## కాంగ్రెస్ అసమర్థతతో రైతులకు ఇబ్బందులు

**రేవంత్ కళ్లు తెరిపించేందుకు ఎండిపోయిన వరితో వచ్చాం : కేటీఆర్**

సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థత పాలనతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. రుణమాఫీ కాక, రైతు బంధు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అసెంబ్లీ

మిగతా 2లో...

# పాడిపరిశ్రమకు కేంద్రం పెద్దపీట

- గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల కేటాయింపు
- అసోంలో రూ. 10,601 కోట్ల పెట్టుబడితో యూరియా కాంప్లెక్స్
- మహారాష్ట్రలో ఆరులేన్ల గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ నిర్మాణం
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

పాడి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దేశంలో పాల ఉత్పత్తిని, దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులను కేటాయించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటుగా మరి కొన్ని నిర్ణయాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. పాడి పరిశ్రమ, ఎరువుల పరిశ్రమలను బలోపేతం చేయడంతో పాటు- డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి రూ.16,000 కోట్లకు పైగా పెట్టుబడులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. దేశంలో పాల ఉత్పత్తిని పెంచడంతో పాటు- దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400



కోట్ల నిధులు కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. అలాగే.. అస్సాంలోని నమ్రూప్‌లో రూ. 10,601 కోట్ల పెట్టుబడితో కొత్త బ్రౌన్‌ఫీల్డ్ అమ్మోనియా-యూరియా కాంప్లెక్స్ ఏర్పాటుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పేర్కొన్నారు. బ్రహ్మపుత్ర వ్యాలీ ఫెర్టిలైజర్ కార్పొరేషన్ లిమిటెడ్ నేతృత్వంలోని ఈ ప్రాజెక్ట్ ఏటా 12.7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేయడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఎరువుల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి ఈశాన్య ప్రాంతంలోని రైతులకు సకాలంలో ఎరువులు అందేందుకు ఇది ఉపయోగపడుతోందన్నారు. పగోట్‌ను మహారాష్ట్రలోని చౌక్‌తో అనుసంధానించడానికి రూ.4,500 కోట్ల పెట్టుబడితో 6 లేన్ల యాక్సెస్-కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ హైస్పీడ్ నేషనల్ హైవే

మిగతా 2వ పేజీలో...

# ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం

- సిఎం రేవంత్‌ను సన్మానించిన మాదిగ సంఘాలు
- సుప్రీం తీర్పును తొలిసారిగా అమలు చేసిందే తెలంగాణ
- సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్- నీలగిరివార్త :**

ఎస్సీ ఉపకులాల వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపిన నేపథ్యంలో అసెంబ్లీ కమిటీ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఎస్సీ సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపాయి. వర్గీకరణ పోరాటంలో అమరులైన వారికి నివాళిగా 2 నిముషాలు మౌనం పాటించారు సీఎం, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు. పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముఖ్యమంత్రికి మాదిగ సంఘాల నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు చేసినందుకు అసెంబ్లీ కమిటీ హాల్ లో సీఎం రేవంత్ కి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. నన్ను ఒక్కడినే కాదు.. రాహుల్ గాంధీని... కేబినెట్ ని అభినందించాలి.. రాహుల్ గాంధీ నేనున్న అని చెప్పడంతో ధైర్యం



వచ్చింది.. దామోదర రాజనర్సింహ కేబినెట్ సబ్ కమిటీ- ఛైర్మన్ తీసుకో అంటే నాకు వద్దు అన్నారు.. నా పనే నేను ఎక్కువ చేసుకున్న అనుకుంటారు అని వద్దన్నారు.. 199 పేజీల విశ్లేషణ ఇచ్చారు కమిషన్ ఛైర్మన్. ఇప్పటి వరకు ఉద్యోగాలు రాని.. వర్గాలను కూడా గుర్తించాం.. ఇప్పుడు తొమ్మిది కాదు..పావు తక్కువ పది మీ రిజర్వేషన్. ఇది ఎవరికి వ్యతిరేకం కాదు.. మీకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడం.. నేను ఉన్న కాబట్టి వేగంగా సుప్రీం కోర్టు తీర్పు అమలు చేశా.. నాకు మొదటి నుండి మాదిగ పిల్లలే నా వెంట ఉన్నారని అన్నారు. మీకు సహనం

మిగతా 2వ పేజీలో...

# బిల్‌గేట్స్‌తో చంద్రబాబు భేటీ

- పలు కీలక అంశాలపై చర్చ
- ఎపి అభివృద్ధికి సహకారం అందించాలని వినతి

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. దిల్లీలో స-ుమారు 40 నిమిషాల పాటు వీరిద్దరు సమావేశం అయ్యారు. భేటీ అనంతరం బిల్‌గేట్స్‌తో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను సీఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. బిల్ గేట్స్‌తో అద్భుతమైన సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో గేట్స్ ఫౌండేషన్ సహకారంపై కీలక చర్చలు జరిపాం. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటి కీలక రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ప్రిడిక్టివ్ అనలిటిక్స్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల వినియోగంపై చర్చించాం. స్వర్ణ ఆంధ్రప్రదేశ్-2047 దార్శనికతను సాకారం చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి



ఉంది. గేట్స్ ఫౌండేషన్‌తో ఈ భాగస్వామ్యం మన ప్రజలను శక్తిమంతం చేయడంతో పాటు ఈ లక్ష్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుందని నేను విశ్వసిస్తున్నానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పురోగతికి బిల్ గేట్స్ తన సమయం, మద్దతు ఇచ్చినందుకు

మిగతా 2వ పేజీలో...



## ఇది రైతు పక్షపాత ప్రభుత్వం

- నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- రైతాంగం అభివృద్ధి ప్రజల సంక్షేమం సమపాళ్లలో రంగరించిన బడ్జెట్
- 3.04 లక్షల కోట్లతో ప్రవేశ పెట్టిన విజనరీ రోడ్ మ్యాప్‌గా అభివర్ణన

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుపక్షపాతి అని మరోసారి రుజువు అయిందని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. 2లో

# హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్ ఆఫీస్

- 2వేల మంది ఉద్యోగులతో ప్రారంభించేందుకు నిర్ణయం
- తెలంగాణ ప్రభుత్వంతో కీలక ఒప్పందం
- సిఎం రేవంత్ సమక్షంలో కుదిరిన ఎంవోయూ

**హైదరాబాద్- నీలగిరివార్త :**

అమెరికాకు చెందిన మల్టీ నేషనల్ సంస్థ మెక్ డోనాల్డ్‌తో తెలంగాణ ప్రభుత్వం తో కీలక ఒప్పందం చేసుకుంది. సంస్థ విస్తరణలో భాగంగా మెక్ డోనాల్డ్ ఇండియా గ్లోబల్ ఆఫీస్ ను హైదరాబాద్ లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. త్వరలో 2,000 మంది ఉద్యోగులతో మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఇండియా ఆఫీసును నగరంలో ప్రారంభించనుంది. బుధవారం ఉదయం అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెక్ డోనాల్డ్ ఛైర్మన్, సీఈవో క్రిస్ కెంప్కెజెన్స్కీతో పాటు సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా తమ గ్లోబల్ ఆఫీస్ ఏర్పాటుకు సంబంధించి మెక్ డోనాల్డ్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో పెట్టు-బడుల ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఆఫీస్ హైదరాబాద్లో ఏర్పాటు చేసేందుకు ముందుకు రావటంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం



వ్యక్తం చేశారు. ఈ గ్లోబల్ సెంటర్ తమ రాష్ట్రంలోనే స్థాపించాలని పలు రాష్ట్రాలు పోటీ పడుతున్న సందర్భంలో మెక్ డోనాల్డ్ సంస్థ తెలంగాణను తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా ఎంచుకోవడం గర్వంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గత 15 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఈ సందర్భంగా

మిగతా 2వ పేజీలో...

# అబద్ధాలతో నిండిన బడ్జెట్

- వాస్తవ విరుద్ధంగా కేటాయంపులు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్- నీలగిరివార్త :**

తెలంగాణ బడ్జెట్‌పై మాజీమంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలకు మేలు చేసేలా కాకుండా, పూర్తిగా అబద్ధాలతో నిండిన బడ్జెట్‌గా ఆయన అభివర్ణించారు. అసెంబ్లీలో భట్టి విక్రమార్క ప్రసంగాన్ని విమర్శిస్తూ, అది బడ్జెట్ ప్రసంగంలా కాకుండా రాజకీయ ప్రసంగంలా మారిపోయిందని అన్నారు. హరీష్ రావు ప్రకారం, బడ్జెట్‌లో పేర్కొన్న అనేక విషయాలు నిజాలకు విరుద్ధంగా ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా, వడ్డీ లేని రుణాల విషయాన్ని ప్రస్తావిస్తూ, కోటి మంది మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామన్నది పూర్తిగా అబద్ధమని, అసలు వాస్తవం ఏమిటంటే 5 లక్షల రూపాయల వరకు మాత్రమే వడ్డీ లేని రుణం అందుబాటు-లో ఉందని తెలిపారు. అలానే, స్టిచింగ్ చార్జీల విషయంలో కూడా ప్రజలను మభ్యపెట్టే విధంగా ప్రకటించారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.75 మాత్రమే చెల్లిస్తోందని పేర్కొన్నారు. గత



ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదన్న విమర్శను ఖండించిన హరీష్ రావు, తమ హయాంలో 20 లక్షల మందికి రేషన్ కార్డులు మంజూరు చేశామని, ఇది ప్రభుత్వ రికార్డుల ద్వారా స్పష్టమవుతోందన్నారు. హరీష్ రావు మహాలక్ష్మి పథకాన్ని ప్రస్తావిస్తూ, బడ్జెట్‌లో మహిళలకు రూ.2,500 ఇవ్వబోతున్నామని చెప్పినా, అసలు దీనిపై ఎలాంటి స్పష్టత లేదని అన్నారు. అంతేగాక, ఈ బడ్జెట్‌లో

మిగతా 2వ పేజీలో...



## హైకోర్టులో సిఎం రేవంత్, కెటిఆర్‌కు ఊరట

**ఇరు నేతలపై నమోదైన కేసుల కొట్టివేత**

**హైదరాబాద్- నీలగిరివార్త :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. నార్సింగి పోలీస్ స్టేషన్‌లో 2020 మార్చిలో నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. జన్వాడ ప్రాంతంలో డ్రోన్ ఎగురవేశారంటూ రేవంత్ రెడ్డి సహా మరికొందరిపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. అదే సమయంలో, పోలీసులు రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే,

మిగతా 2వ పేజీలో...

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

గురువారం 20-3-2025





# మేము పార్టీ మారలేదు.. రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశాము అంతే... పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు

కూకట్ పల్లి మార్చి 19 నీలగిరి వార్త




సుప్రీంకోర్టులో ఒక్కొక్కరిగా అఫిడవిట్ దాఖలు చేస్తున్న పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు మేము పార్టీ మారలేదు మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశాము.అని మీడియా దాన్ని వక్రీకరించి మేము పార్టీ మారినట్టుగా చూపించింది అంటూ సుప్రీంకోర్టులో ఒక్కొక్కరిగా అఫిడవిట్ దాఖలు చేస్తున్న పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు సుప్రీం కోర్టులో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ పై ఇప్పటి వరకు జరిగిన వాదనలు చూస్తే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు గట్టి ఎదురుదెబ్బ తగిలే అవకాశం కనిపిస్తుంది.అయితే ఇప్పుడు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు రూట్ మార్చి మేము పార్టీ ఫిరాయించలేదు, కాంగ్రెస్ పార్టీలో చేరలేదు అంటూ సుప్రీంకోర్టులో అఫిడవిట్ లు దాఖలు చేస్తున్నారు.ఇప్పటికే ముగ్గురు ఎమ్మెల్యేలు అఫిడవిట్ దాఖలు చేసినట్టుగా తెలుస్తోంది పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పార్టీ ఫిరాయించిన విషయం తెలిసిందే, అయితే సుప్రీంకోర్టులో మాత్రం నేను పార్టీ ఫిరాయించలేదు, కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు వచ్చిన వార్తలు అవాస్తవం, బీఆర్ఎస్ పార్టీతో నాకు మంచి అనుబంధం ఉందని చెప్పుకొచ్చారు.శాసనసభకు మూడోసారి ఎన్నికయ్యాక వ్యక్తిగత స్థాయిలో ముఖ్యమంత్రిని కలిశానని, పార్టీ మారలేదు అని సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు.ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాకి చెందిన ఎమ్మెల్యేలు సైతం ఈ విధంగానే సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసినట్టుగా తెలుస్తోంది. ఎమ్మెల్యేలు దాఖలు చేసిన ఈ అఫిడవిట్ లపై సుప్రీంకోర్టు ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

# ఎస్ పి ఆర్ రెసిడెన్షియల్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఎస్ పి ఆర్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా అలరించారు. ఎం ఈ ఓ గా కే.నిఖిల్, డి.ఈ.ఓ గా జి.మనిదీప్ సాయి, ఆర్. డి.ఓ గా పి.శ్రావణి, జాయింట్ కలెక్టర్ గా ఎస్.భవిత, కలెక్టర్ గా ఎన్.చందన, ఆర్ జే డి గా ఎం.రేణుక, ఎం.ఎల్. ఎ గా ఆర్ అఖిల్, డిప్యూటీ సీ ఎం గా ఎం వరుణ్ , సీ.ఎం గా బి.శాంభవి పాల్గొని పలువురిని ఆశ్చర్య పరిచారు. సీ ఎం దేవరకొండ లోని అంబేడ్కర్ విగ్రహానికి పూల మాల వేసి అంబేడ్కర్ కి జోహార్లు అర్పించారు తరువాత పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు వాస శ్రవణ్ కుమార్ , పొత్తుముత్తు మహేష్ , ప్రధానోపాధ్యాయులు చెన్నూరి లింగం , ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులకు పాఠశాల తరుపున పేరు పేరున పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నూరి లింగం అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# బుకింగ్ కరపత్రం ఆవిష్కరణ



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఆర్టీసీ డిపోను నల్గొండ రీజినల్ మేనేజర్ కే జాన్ రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా డిపో కార్యాలయంలో రాబోయే శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ తలంబ్రాల బుకింగ్స్ సంబంధించిన కరపత్రాలను డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆర్టీసీ ఆధ్వర్యంలో నడుస్తున్న లాజిస్టిక్(కార్గో) పార్సిల్ సర్వీస్ ద్వారా రూ.151 చెల్లిస్తే స్వామి వారి కల్యాణ తలంబ్రాలను ఇంటి వద్దకే అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్గో పార్సిల్ సర్వీస్ సెంటర్ దగ్గర, ఆన్లైన్లో కూడా బుక్ చేసుకోవచ్చని అన్నారు. దేవరకొండ డిపో పరిధిలోని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, మరిన్ని వివరాలకు డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ హరిలాల్, 9151298694 ను సంప్రదించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఆర్టీసీ ఉద్యోగులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం

## జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ - కామారెడ్డి జిల్లా మానవాభివృద్ధి విభాగం వారు నిర్వహణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

బుధవారం నాడు కామారెడ్డి ఎస్పి యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ - కామారెడ్డి జిల్లా మానవాభివృద్ధి విభాగం వారు నిర్వహించిన ఒక రోజు శిక్షణ కార్యక్రమం లో భాగంగా మండల సమాఖ్య కార్యాలయం, కామారెడ్డి నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో 1.డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్ 2. జాబ్ ఫ్రాడ్ 3. సైబర్ స్లావేరి 4.సైబర్ స్టాకింగ్ 5. ఏపీకె ఫైళ్లు 6. బ్యాంకుల నుంచి నకిలీ కాల్స్ 7.ఇన్వెస్ట్మెంట్స్ (స్టాక్) మోసాలు 8. డైల్ 1930 ప్రాముఖ్యత 9. గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సైబర్ కానిస్టేబుల్ ప్రవీణ్ పాల్గొన్నారు.

# సామాన్య ప్రజలందరికీ ఆమోదయోగ్యమైన బడ్జెట్: షబ్బీర్ అలీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



రాష్ట్ర బడ్జెట్ అందరికీ ఆమోదయోగ్యంగా ఉందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తాను సలహాదారుగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వెల్ఫేర్ శాఖలకు తగిన ప్రాధాన్యం లభించేలా ప్రయత్నం చేశానని వివరించారు. మైనార్టీ శాఖకు రూ.3,591 కోట్లు, ఎస్సీ సంక్షేమానికి రూ.40,232 కోట్లు, ఎస్టీ సంక్షేమానికి రూ.17,169 కోట్లు, బీసీ సంక్షేమానికి రూ.11,405 కోట్లు కేటాయించామన్నారు. రూ.3,04,965 కోట్లతో అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేసే విధంగా తెలంగాణ బడ్జెట్ ఉందని పేర్కొన్నారు.
వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశారు.
వ్యవసాయ అనుబంధ రంగానికి పెద్ద పీట వేస్తూ రూ.24,439 కోట్లు కేటాయించారని, స్త్రీ శిశు సంక్షేమానికి రూ.2,862 కోట్లు, వైద్య ఆరోగ్య శాఖకు రూ.12,393 కోట్లు, విద్య రంగానికి రూ.28,108 కోట్లు కేటాయించారని తెలిపారు. భవిష్యత్తులో నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ఉద్దేశంతో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు.
పట్టణాభివృద్ధితో పాటు పల్లెల అభివృద్ధికి బడ్జెట్లో పెద్దపీట వేశామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్‌లో మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చామని, వారిని కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో పలు పథకాలను ప్రతిపాదించిన రేవంత్ సర్కార్ గ్రామీణ మహిళాభివృద్ధికి ఇందిరా మహిళా శక్తి పథకం ప్రవేశపెట్టిందని తెలిపారు.

# చైతన్య యాత్రను విజయవంతం చేయండి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి






తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ మార్చి 23 20 25 ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు తిప్పాపురం బస్టాండ్ వేములవాడ నందు హైదరాబాద్ నుండి తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం చైతన్య యాత్రను రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమకారుల ఉద్యమ కళాకారుల అందరు పాల్గొని విజయవంతం చేయగలను మరియు ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరణ జరుపబడును ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డా చీమ శ్రీనివాస్ రావు అధ్యక్షతన జరుగు రాష్ట్ర ప్లీనరీ సమావేశము సికింద్రాబాద్లోని సీతాఫల్ మండి జి హెచ్ఎంసి ఫంక్షన్ హాల్ నందు నందు ఏప్రిల్ 21-2025 సోమవారం ఉదయం 10:00నుండి సాయంత్రం 6 గంటల వరకు తెలంగాణ ఉద్యమకారుల కళాకారుల ప్లీనరీ సమావేశమునకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి కళాకారులు ఉద్యమకారులు ఉద్యమ కళాకారుణిలు సమావేశం పాల్గొని విజయవంతం చేయగలరని కోరుచున్నాము. ప్లీనరీ సమావేశంలో పాల్గొను కళాకారులు, ఉద్యమ కళాకారుణిలు మీ మీ పేర్లను తేదీ మార్చి 31-3 -2025సాయంత్రం లోపు కళాకారుల రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి సెల్ నెంబర్ 9290093676 వాట్సాప్ ద్వారా పంపించాలని కోరుతు అలాగే ఉద్యమకారులు ఉద్యమ కళాకారునిలు అందరూ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు సెల్ నెంబర్ 7702877493కు వాట్సాప్ ద్వారా మీ పేర్లను పంపుకోవాలని తెలియజేస్తూ మీ పేర్లను పరిశీలించి కళాకారులకు ఉద్యమకారులకు ఎంట్రీ పాసులను అందజేయ బడును ప్లినరీ సమావేశంలో పాల్గొన్న వారికి భోజన సౌకర్యం ఏర్పాటు చేయనైనది.ఈ నెల మార్చి 23 నుండి ఏప్రిల్20 వరకు ఉద్యమకారుల చైతన్య యాత్ర 119 నియోజకవర్గంలో ఉంటుందని దీనిని ప్రతి నియోజకవర్గంలో నీ కళాకారులు ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేసి తీరాలని కోరుతూ అసెంబ్లీ సమావేశంలో ఉద్యమకారుల ఉద్యమ కళాకారుణిలకు ఇచ్చేహామీల అంశాన్ని ప్రస్తావించి ప్రభుత్వము నుండి అమలుకై స్పష్టమైన ప్రకటన గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించే విధంగా ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మంత్రులు కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము ఈ సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కారుల అధ్యక్షులు బొజ్జ కనుకయ్య జిల్లా న్యాయ సలహాదారులు నేరెళ్ల తిరుమల్ గౌడ్ ఉత్తర తెలంగాణ ఉద్యమకారుల కోఆర్డినేటర్ బొడ్డు రాములు కళాకారుల విభాగం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు వారాల దేవయ్య కళాకారుల విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ బుర్రి శంకరయ్య కనపర్తి హనుమాన్ అన్నారపు శ్రీనివాస్ గరిగంటి చంద్రయ్య,అన్నారపు హరీష్,గుమ్మడి రాజేశం గౌడ్, మామిళ్ళ సత్తయ్య ఎర్ర రవి రాజు తదితర కళాకారులు పాల్గొన్నారు.

# ఒకే దేశం ఒకేసారి ఎన్నికలు దృష్టికోణం బాజపా సమావేశం

## బాజపా పట్టణ అధ్యక్షుడు రాపల్లీ శ్రీధర్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ భీమేశ్వర గార్డెన్ లో భాజపా పట్టఅధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ అధ్యక్షతన ఒకే దేశం ఒకేసారి ఎన్నికలు దృష్టికోణం సమావేశం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం లో రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతు దేశం లో శాసన సభ లోక్ సభ ఎన్నికలు ఒకే సారి జరపడం వలన రాష్ట్ర దేశ వృథా ఖర్చులు తగ్గి అభివృద్ధి లొ ముందుకు వెళ్ళేలా ఉంటుది కనుక ఇట్టి కర్యక్రమం గురించి ప్రజల లోకి తీసుకెళ్లేందుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని కోరారు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతు ఇట్టి జమిలి ఎన్నికలు స్వతంత్రం వచ్చిన నాటి నుండి 1947 నుండి 1967 వరకు కూడా దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు జరిగినవి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీ సమయం నుండి ఆపి వెయడం జరిగింది కనుక ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు తెలియచేయాలని పిలుపనిచ్చారు



కార్యక్రమ ముఖ్య అతిథిగా విచ్చేసిన గారిపెల్లి ప్రభాకర్ మాట్లాడుతు ఈ వర్క్ షాప్ ద్వారా ప్రతీ బిజేపి కార్యకర్త సహకరించి ప్రజలను చైతన్య పరచాలని కోరడం జరిగిందిఈ కార్యక్రమం లో మర్త సత్తయ బండ మల్లేశం వైభవ్ బాలరాజు వివేక్ రెడ్డి శ్రీనివాస్ మనోజ్ యశ్వంత్ సాయి శ్రీనివాస్ లక్ష్మిరాజం రాహూల్ లక్ష్మన్ శేఖర్ వెంకటేష్ నరేష్ మలేశం యాదవ్ శ్రీకాంత్ మరియు అన్ని బూత్ ల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తమ భూమి కబ్జాకు యత్నిస్తున్నారని అన్నదానిపై గ్రామస్తుల స్పందన



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

తమ భూమి కబ్జాకు యత్నిస్తున్నారని పాల్వంచ మండలం భవానిపేట గ్రామానికి చెందిన గంగని చిన్న నర్సింలు చేసిన ఆరోపణలపై గ్రామస్తులు స్పందించారు. మీడియాతో గ్రామస్తులు దస్తగిరి బాబు, గంగని పెద్ద లింగం, కొమ్మని లస్మవ్వ, దోమకొండ చిన్న రాజయ్య మాట్లాడుతూ 841 సర్వే నంబరులో 100 ఎకరాల అసైన్మెంట్ భూమి ఉందని, ఇందులో సుమారుగా 60 మందికి 40 ఏళ్ల కిందట ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందన్నారు. అప్పటినుంచి తాము తమకు పట్టాలిచ్చిన భూమిలోనే సాగు చేసుకుంటున్నామని తెలిపారు. గంగని చిన్న నర్సింలు తల్లి పేరున పొరపాటున భూమి ఉందని చెప్పడం అబద్దమన్నారు. నిజంగా భూమి ఉంటే ఇన్నాళ్లుగా ఎందుకు సాగులో లేరని ప్రశ్నించారు. ఇప్పటివరకు కబ్జాలో లేకుండా నర్సింలు తల్లి చనిపోయిన తర్వాత వచ్చిన పాస్ పుస్తకాన్ని పట్టుకుని భూమి ఉందని చెప్పడం సరికాదన్నారు. తమ భూములను అవసరాల నిమిత్తం సర్పంచు రాజు కు అమ్ముకున్నామని, తమకు సర్పంచ్ వత్తాసు పలుకుతున్నాడని చెప్పడం సరికాదన్నారు. సర్పంచుకు దీనికి సంబంధమే లేదని స్పష్టం చేశారు. లేని భూమి ఉందని చెప్పి తమ భూముల జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దోమకొండ చిన్న సాయిలు, గంగాని రాజకుమార్, గంగాని ఎల్లయ్య, గంగాని రాజు, దోమకొండ రాజవ్వ, పుల్లూరి కిషన్, అల్లూరి బిక్షపతి, గ్యర లింగం, లక్మి,కొమ్మని బాల్ నర్సవ్వ పాల్గొన్నారు.

# రాజన్న పుర వీధుల్లో రథోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



## శ్రీ శివ కళ్యాణ మహెూత్సవాలలో భాగంగాఘనంగా రథోత్సవం

వేములవాడ శ్రీరాజరాజేశ్వర దేవస్థానంలో శ్రీ శివ కళ్యాణ మహెూత్సవాలలో భాగంగా బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామి వారి రథోత్సవం లో ఈఓ వినోద్ రెడ్డి సూపర్డెంట్లు ఆలయ అధికారులు పూజారులు పట్టణ ప్రజా ప్రతినిధులు ఆలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# రాజన్న సన్నిధిలో బిజెపి ఎమ్మెల్సీ అంజిరెడ్డి సతీ సమేతంగా దర్శనం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామివారిని ఎమ్మెల్సీ అంజిరెడ్డి సతీ సమేతంగా రాజన్నను దర్శించు కున్నారు ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న వారికి బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి మరియు పెద్దలు ప్రతాప రామకృష్ణ పట్టణ అధ్య క్షుడు రాపల్లి శ్రీధర్ స్వాగతం పలికి బొకేను అందజేశారు అనంతరం ఆలయంలో అర్చకులు ఘనస్వాగతం పలికారు ఎమ్మెల్సీ అంజిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోడె ము క్కులు చెల్లించారు అర్చకులు వారికి స్వామి వారి తీర్థ ప్రసా దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పదాధికారులు జిల్లా మరియు మండల పదాధికారులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్య వైద్య రంగాలలో నిరుపేద ప్రజలను నిరాశపరిచిన రాష్ట్ర వార్షిక బడ్జెట్..

**ధర్మసమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు**



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో నిరుపేదలు చదువుకునే ప్రభుత్వ విద్యారంగానికి మొత్తం బడ్జెట్లో 7.6 శాతం మాత్రమే కేటాయించి ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్నారు ఇది కేవలం విద్యా వ్యవస్థ నిర్వహణకు మాత్రమే సరిపోతుంది ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం భవనాలు శిథిలావస్థలో ఉండడం వలన నిరుపేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే అవకాశం ఏర్పడుతుంది రాష్ట్రంలో అనేక గురుకుల పాఠశాలకు సొంత భవనాలు లేక విద్యార్థులు నరకయాతన అనుభవిస్తున్నారు ఈ సమస్యల పరిష్కారానికి మొత్తం బడ్జెట్లో 30 శాతం కేటాయించాల్సి ఉండగా విద్యావ్యవస్థ అభివృద్ధికి ఏమాత్రం దోహదపడని కేటాయింపు చేసి విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారు అని విమర్శించారు. వైద్య ఆరోగ్య రంగానికి మొత్తం బడ్జెట్లో 3.7 శాతం కేటాయించడం అత్యంత బాధాకరమన్నారు నిరుపేదలకు ప్రభుత్వ వైద్యం అందుబాటులో లేకుండా చేయడమే పాలకుల ఉద్దేశం నిరుపేదల ఆరోగ్య రక్షణకు మొత్తం బడ్జెట్లో 30 శాతం కేటాయింపు చేస్తేనే నిరుపేదలకు భరోసా ఉంటుందన్నారు గత ప్రభుత్వ మాదిరిగానే ఈ ప్రభుత్వం కార్పొరేట్ విద్యా వైద్య వ్యవస్థను ప్రోత్సహిస్తూ నిరుపేద ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తుంది అసంఘటితరంగా కార్మికుల సంక్షేమానికి నిరుపేదలకు పౌష్టికాహారాన్ని అందించడం కోసం ఆహార భద్రత పథకానికి ప్రత్యేక కేటాయింపు లేకపోవడం విచారకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు.

## ఇంటి దారిని కబ్జా చేసిన ప్రభుత్వ ఉద్యోగి పై వెంటనే తగు చర్యలు తీసుకోవాలి



నీలగిరి వార్త ప్రతినిధి

తాతల కాలం నాటి నుండి ఉన్న మా ఇంటి దారిని దౌర్జన్యంగా కబ్జా చేసి ఆక్రమించి ఆపై దారి లేకుండా మరియు ఎలాంటి అనుమతులు లేకుండా అడ్డంగా గోడను నిర్మించిన ప్రభుత్వ ఉద్యోగి అయినటువంటి మొగిలిచర్ల బిక్షపతి పై తగు చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కి వినతి పత్రం ఇచ్చారు వివరాల్లోకి వెళితే కమలాపురం మండలం గ్రామనివాసులైన బాధితురాలు మొగిలి చర్ల లచ్చుమ్మ వారి ఇంటి నెంబర్ 10-230/ఎ కు వారి తాతల కాలం నుండి ఇంటికి వచ్చి వెళ్లే దారిని వారి ఇంటి ఎదురుగా నివాసం ఉంటున్న మొగిలిచర్ల బిక్షపతి ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడై ఉండి దిక్కు మొక్కు లేని అభాగ్యులైన లచమ్మ కుటుంబ సభ్యులను విచక్షణ రహితంగా బిక్షపతి కుటుంబ సభ్యులు మొగిలిచర్ల వీరస్వామి మొగిలిచర్ల రమేష్ మొగిలిచర్ల రాజు మొగిలిచర్ల జ్యోతి మొగిలిచర్ల వీరలక్ష్మి ముకుమ్మడిగా దాడి చేసినారు ఈ దాడిలో వారి కోడలి ముక్కుకి గాయం కాగా ఆసుపత్రి పాలైనది మరియు వారి యొక్క ఇంటిదారిని కబ్జా చేయడమే కాకుండా దౌర్జన్యంగా ఇంటి దారికి అడ్డంగా గోడ నిర్మించారని వాపోయారు.

## రాహుల్ గాంధీ,సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**బీసీ రిజర్వేషన్ల పెంపు,ఎస్సీ వర్గీకరణ బిల్లులు చారిత్రాత్మకం**

**మెదక్ జర్నలిస్ట్ ల నూతన భవనం ప్రారంభించడం కల నెరవేరింది**

**మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మార్చి 19:

తెలంగాణ రాష్ట్రంలోఎన్నో ఏండ్లుగా నలుగుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా బీసీలకు రాజకీయ,ఉద్యోగ,విద్య, ఆర్థిక రంగాలలో 42 శాతానికి రిజర్వేషన్ల పెంపు బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించిన జాతీయ అధ్యక్షులు రాహుల్ గాంధీ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు వారికి పాలాభిషేకాలతో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా నలుగుతున్న సమస్యలను పరిష్కరించడం చాలా చారిత్రాత్మకమని మెదక్ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ అన్నారు.బుధవారం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధినేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ రెండు బిల్లులు ఆమోదంలో సహకరించిన ప్రతి ఒక్కరికి యావత్ తెలంగాణ ప్రజానీకం రుణపడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, న్యాయవాది జీవన్ రావు, రామాయంపేట మండల నాయకులు సుప్రబాత్ రావు, యాదగిరి,రమేశ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, గోవింద్ నాయక్,చిన్న శంకరంపేట మండల నాయకులు రాజిరెడ్డి, సాన సత్యనారాయణ, గోపాల్ రెడ్డి, నార్సింగి మండల అధ్యక్షులు, మెదక్ మండల నాయకులు శ్రీనివాస్ చౌదరి,శంకర్, సిద్దయ్య,హావేళి ఘణపూర్ మండల నాయకులు లక్కరు శ్రీనివాస్,యువజన జిల్లా అధ్యక్షులు పరుశురాం గౌడ్, మెదక్ పట్టణ తాజా మాజీ కౌన్సిలర్ లు మేడి మధు సూదన్ రావు,ముస్లాపురం రాజలింగం,ఆవారి శేఖర్, ప్రవీణ్ గౌడ్,రాగి అశోక్, లక్ష్మినారాయణ గౌడ్, బొద్దుల క్రిష్ణ, వసంత్ రాజ్,సమీయోద్దిన్,గోదల సాయి, దొంతి లక్ష్మి ముత్యంగౌడ్,మంగ మోహన్ గౌడ్,భూపతి యాదవ్,మహిపాల్,సుభాష్ చంద్రబోస్,ముజాబ్ అలీ, లల్లూ,పెద్ద అహ్మద్,దేవులా, టి.రాము,కొండ శ్రీను, వెంకటనారాయణ,రితీష్, దయాసాగర్,గాడి రమేశ్, మైసన్,అమీర్,ఉమర్,సాధిక్, ప్రభాకర్,ప్రవీణ్,స్వరూప లతో పాటుతదితరులుపాల్గొన్నారు.

జర్నలిస్ట్ ల కళ సాకారమైంది

నూతన భవనం నిర్మాణం ప్రారంభించడం సంతోషకరం

మెదక్ జిల్లా జర్నలిస్ట్ ల కళ సాకారమైందని,మెదక్ జిల్లా ప్రెస్ క్లబ్ నూతన భవనం ను ప్రారంభించడం సంతోషకరం అని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. బుధవారం మెదక్ పట్టణం లోని స్టేడియం దగ్గరలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ భవనాన్ని ఎమ్మెల్యే రోహిత్ ప్రారంభించారు. అనంతరం జర్నలిస్ట్ లు ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ కు శాలువా కప్పి, మెమోంటోతో ఘనంగా సత్కరించారు.కళ్యాణ లక్ష్మి చెక్కులు పేదింటి ఆడబిడ్డలకు వరం కళ్యాణ లక్ష్మి చెక్కులు పేదింటి ఆడబిడ్డలకు వరంలాంటిది అని మెదక్ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ అన్నారు.బుధవారం హావేళిఘణపురం మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్స్ లో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.

## వర్గీకరణ విజయం ప్రజా ప్రభుత్వానిదే

**. ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనసభలో చట్టబద్ధంగా ఆమోదం**

**. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దామోదర్ రాజనర్సింహకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**





ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

ముప్పై సంవత్సరాల సుదీర్ఘ కాలం వర్గీకరణ పోరాట చరిత్రలో ఎంతోమంది అమరులై వారి త్యాగాల వలన చారిత్రాత్మక విజయానికి బాటలు వేసినటువంటి కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలిపినారు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం రోజున మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లు చట్టబద్ధంగా ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ గౌడ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాలు వర్గీకరణ పోరాటంలో ఎంతోమంది అమరులైనారని ఇకనుండి ఎలాంటి మరణాలు జరగద్దని ఉద్దేశంతో సుప్రీంకోర్టులో న్యాయమైన డిమాండ్ గా ఎస్సీలను వర్గీకరించుకోవచ్చన్న విషయాన్ని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనుసానంగా దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో వర్గీకరణ చేస్తామని చెప్పక ముందే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎస్సీలను వర్గీకరించి అందరికీ సమన్యాయం చేస్తానని చెప్పిన మాట ప్రకారము శాసనసభలో చట్టబద్ధంగా ఆమోదం తెలిపే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసిందని పేర్కొన్నారు ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసి చిత్తశుద్ధి చాటుకుందని అన్నారు ప్రజా ప్రభుత్వం ఎప్పటికీ ప్రజల వైపే ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి తో పాటు మాజీ మండల అధ్యక్షులు సుకినే సంతాజి సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎల్తూరి రత్నాకర్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ బొల్లె పోగు రమేష్ పాక రమేష్ యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు అంబాల స్వామి ఎల్కతుర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ అంబాల రమేష్ గోడిశాల అర్జున్ గౌడ్ చిలుముల వినోద్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం పార్లమెంట్లో ప్రస్తావన చేస్తాం

**- జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్**



నీలగిరి వార్త నారాయణఖేడ్, మార్చి19: భారతదేశంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న ఎల్ఐసి సంస్థ లో ప్రధాన పాత్రులుగా పోషిస్తున్న పాలసీదారులు ఎల్ఐసి ఏజెంట్ల సమస్యల పరిష్కారం కోసం పార్లమెంట్లో ప్రస్తావన చేస్తామని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ అన్నారు . బుధవారం నాడు దేశ రాజధాని అయిన ఢిల్లీలో ని రామ్ లీలా మైదాన్ లో ఎల్ఐసి ఆల్ ఇండియా జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఐసి సంస్థ ప్రపంచంలో మూడో స్థానంలో నిలిచిందని భారత దేశంలో 14 మంది లక్షల మంది ఎల్ఐసి ఏజెంట్లు ఉన్నారని అన్నారు. భారతదేశంలో ఎల్ఐసి పాలసీదారులు 30 కోట్ల మంది ఉన్నారని పాలసీదారులపై జిఎస్టిని వెంటనే తొలగించాలని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా పాలసీదారులకు బోనస్ రేట్లు పెంచాలని ఆయన పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషిస్తున్న ఎల్ఐసి సంస్థలు ముఖ్యంగా పనిచేస్తున్న ఎల్ఐసి ఏజెంట్ల ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కారం అయ్యే విధంగా పార్లమెంట్లో ప్రస్తావిస్తానని సురేష్ షెట్కర్ గారు పేర్కొన్నారు. అనంతరం జహీరాబాద్ నారాయణఖేడ్ నుంచి వెళ్లిన ఏజెంట్లతో సురేష్ శెట్కార్ తో మాట్లాడారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షలాదిగా ఏజెంట్లు ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ లీయాఫీ అధ్యక్షులు విట్టల్ గౌడ్, డివిజనల్ నాయకులు మాధవరావు తోట వెంకటేశం, నాయకులు, అలకరి దుర్గయ్య, కాశీనాథ్, తుకారాం, వెంకటేశం,అశోక్, సంగారెడ్డి, మోహన్ సింగ్,రామచందర్, కృష్ణారావు తదితరులు ఉన్నారు.

## మెదక్ ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల నూతన భవనం ప్రారంభోత్సవం

**మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరేష్ గౌడ్, కార్యదర్శి ప్రసాద్**





నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మార్చి 19:

మెదక్ జిల్లా జర్నలిస్ట్ల కళ సాకారమైందని మెదక్ జిల్లా ప్రెస్ క్లబ్ నూతన భవనంను ప్రారంభించడం సంతోష కరమని మెదక్ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని స్టేడియం దగ్గరలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ భవనాన్ని క్లబ్ అధ్యక్షులు దొంతి నరేష్, కార్యదర్శి ప్రసాద్ లతో పాటు సీనియర్ జర్నలిస్టులతో కలిసి ఎమ్మెల్యే రోహిత్ రావు ప్రారంభించారు. అనంతరం జర్నలిస్ట్లు ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ కు శాలువా కప్పి,మెమోంటో తో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళ కల ప్రెస్ క్లబ్ భవనం నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు రావడం సంతోషమన్నారు. జర్నలిస్టుల సమస్యలన్నీ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ భాద్యులు కామాటి కిషన్, కానుగు రాము,రామకృష్ణ, వికాస్,సంగమేశ్వర్,నరసింహచారి,నాగరాజుశర్మ,శంకర్ దయాల్ చారి,శ్రీధర్, చంద్రశేఖర్ రావు,అశోక్, నాగరాజు ,గోపాల్ గౌడ్,రాజగౌడ్,శరత్ గౌడ్,శ్రీహరి గౌడ్,సందీప్, సిద్దేశం, రెహమత్,రియాజ్, శేఖర్,దుర్గేష్,కార్తిక్,పి. శ్రీనివాస్, మల్లికార్జున్,సుభాష్, ఎం.శ్రీనివాస్,గిరి,రాజు, రాఘవులు మెదక్ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులందరితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలై నందున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

**మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గిద్దకింది ప్రవీణ్ కుమార్**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మార్చి 19:

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంగళవారం రోజు ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి దానికి చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మెదక్ పట్టణ జనరల్ సెక్రెటరీ గిద్దకింది ప్రవీణ్ కుమార్ కార్యకర్తలతో కలిసి మెదక్ పట్టణంలో ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.అలాగే టపాకాయలు కాల్చుతూ మిఠాయిలు పంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్ల కల ఇప్పుడు నెరవేరిందని ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ చిత్రపటానికి పాలాభిషేకాలతో ఆయన సంతోషం వ్యక్తం చేశారు. వర్గీకరణ పోరాట ఫలితం వెనక ఎన్నో కష్టనష్టాలు ఎన్నో అవమానాలు ఎన్నో ఒడి దుడుకులను ఎదుర్కొంటూ 30 ఏళ్లుగా శ్రమపడుతూ ఎన్నో కేసులను సైతం భరిస్తూ ఎంతోమంది ప్రాణ త్యాగాలను లెక్కచేయకుండా చేసిన పోరాట ఫలితమే ఈనాడు ఎస్సీ ఏ,బి,సి,డి.ల వర్గీకరణ అమలయ్యేందుకు కృషి చేసిందన్నారు.గత ప్రభుత్వంలో జైలుకు సైతం పంపిన భయం పట్టు వదలకుండా కృషి చేసిన ఘనత ఒక్క మందకృష్ణ అన్న కి దక్కిందన్నారు.గత ముఖ్యమంత్రి కెసిఆర్ నిండు అసెంబ్లీలో మందకృష్ణ వల్ల ఏ. బి.సి.డి.వర్గీకరణ కాదు అని వేంగంగా మాట్లాడిన తీరు నేటికి కూడా మరువ లేకుండా ఉంది.కానీ అదే అసెంబ్లీలో ఇప్పుడు ఆయనే కన పడకుండా పోవడం చోద్యం ప్రజలు ఆ విధంగా ఆయనకు బుద్ధి చెప్పారు.కానీ సుప్రీంకోర్టు తీర్పు వర్గీకరణ అంశం రాష్ట్రాలకు అప్పజెప్పు న్నామంటూ రాష్ట్రాలకు అధికారం ఇవ్వగానే నిండు అసెంబ్లీలో నేటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి స్పందిస్తూ తెలంగాణలో మొట్టమొదటిసారిగా మేమే వర్గీకరణ చేసి తీరుతామని హామీ ఇవ్వడం జరిగింది రెండు నెలల్లో రిటైర్డ్ ఆఫీసర్ షమీం అక్తర్ తో కమిటీ వేసి కమిటీ చేత వర్గీకరణ అంశం అధ్యయనం చేపట్టారు దానికి చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చారు.అలాగే చెప్పిన విధంగానే నేడు ఏ.బి.సి.డి. వర్గీకరణ అమలు చేసి చరిత్రలో నిలిచిపోయేలా నిర్ణయం తీసుకున్న మన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డికి దక్కింది. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద బడుగు బలహీన వర్గాల పార్టీ అని దీనికి నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నో చారిత్మాక నిర్ణయాలు తీసుకుంటూ గౌరవ ముఖ్యమంత్రివర్యులు ప్రజల మన్ననలు పొందార న్నారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మెదక్ పట్టణ జనరల్ సెక్రటరీ గిద్దకింది ప్రవీణ్ కుమార్ 27వ వార్డు ఇంచార్జ్ అయితారం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అస్త్రాగళ్ల బాలరాజు,సిద్ధి రాములు, అక్కముల కుమార్,రవి,వర్మ, తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడికి ఘన స్వాగతం





ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

హుస్నాబాద్లో జరిగిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమావేశంలో భాగంగా సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైనటువంటి బైరి శంకర్ని ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆద్వర్యంలో ఎల్కతుర్తి బిజెపి మండల నాయకులు కార్యకర్తలు కలిసి బిజెపి నూతన జిల్లా అధ్యక్షుడిని గౌరవంగా శాలువాతో ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం నూతన జిల్లా అద్యక్షుడు బైరీ శంకర్ మాట్లాడుతూ తను నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన తదుపరి ఎమ్ ఎల్ సి ఎన్నికల్లో టీచర్ ఎమ్ ఎల్ సి మరియు గ్రాడ్యువేట్ ఎమ్ ఎల్ సి లను భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకుని విజయకేతనం ఎగరవేసిన శుభ సందర్భం అని ఈ గెలుపు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలది వారికి అంకితం అని పార్టీ కోసం పార్టీ కార్యకర్తల కోసం నేను 24గంటలు పనిచేస్తానని మాట ఇచ్చారు వచ్చే స్థానిక ఎన్నికలలో కూడా వార్డ్ మెంబర్ స్థాయి నుండి జడ్పిటిసి వరకు గట్టి పోటీ ఇస్తూ కచ్చితంగా ప్రతి స్థానాలలో బిజెపి గెలవాలని మన వెనుక కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ అన్న ఉంటాడని ఎవరి ప్రలోభాలకు లొంగవద్దని భయపడవద్దని ఈ సందర్భంగా తెలిపాడు అంతే కాకుండా ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని మాట ఇచ్చి మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు కరీంనగర్లో తన పప్పులు ఉడకవని వచ్చి హుస్నాబాద్ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ కి ఏమి నిధులు తీసుకొచ్చాడు ఏమీ అభివృద్ధి చేశాడు ఈ విషయాలన్నీ ప్రజలకు అర్థమవుతున్నాయి వారు కచ్చితంగా సమాధానం చెప్తారు రేపు వచ్చేది బిజెపి అని తనను జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు కృషి చేసిన పార్టీకి పార్టీ నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## నిరుద్యోగ యువతకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం.. మాదాసి శ్రీధర్



కూకట్ పల్లి మార్చి19 నీలగిరి వార్త

నిరుద్యోగులకు స్వయం ఉపాధి..

6 వేల కోట్లతో రాజీవ్ యువ వికాస్ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయం ఆనందదాయకమని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ అన్నారు.ఆత్మకూర్ నిరుద్యోగ యువతకు కొండంత అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిస్తుందని ఆయన అన్నారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివశరణ్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో మండల యూత్ అధ్యక్షుడు తనుగుల సందీప్ అధ్యక్షతన యువతకు 6 వేల కోట్లు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం పరకాల నియోజకవర్గంలో శ్రీధర్ నిర్వహించారు. యువతకు పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి యువత అండగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మడిపెల్లి రాజు,యూత్ నాయకులు కమలాకర్ రెడ్డి,రాజిరెడ్డి,వినయ్, రాజు తదితర యువకులు పాల్గొన్నారు.

## నిండు ప్రాణాన్ని కాపాడిన డాక్టర్ విజయ్ కుమార్‌ను సన్మానించిన పట్టణ యాదవ సంఘం



గుండె నొప్పితో ఆసుపత్రికి వచ్చిన పాల్వాయి గ్రామానికి చెందిన సత్తయ్య కు సత్వరం సి పి ఆర్ చేసి వైద్యం అందించి ప్రాణాలను నిలబెట్టిన డాక్టర్ విజయ్ కుమార్ ను పట్టణ యాదవ సంఘం అధ్యక్షుడు నల్లగాసు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నల్లగాసు విజయ్ మాట్లాడుతూ నిండు ప్రాణాన్ని కాపాడిన డాక్టర్ను సమాజం ఎన్నటికీ మర్చిపోలేదని వైద్య వృత్తికి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన డాక్టర్ విజయకుమార్ అభినందనీయుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు నల్లగాసు విజయ్, దేవరకొండ మాజీ ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్, నక్క వెంకటేష్ యాదవ్, నేతాల వెంకటేష్ యాదవ్ ,శవ్వ వెంకటయ్య, శిరమ్మని రాములు యాదవ్ ,నేతాల నరసింహ మల్లయ్య, సీత శ్రీను,నేతల గిరి, రాములు యాదవ్, నేనావత్ శ్రీను.

## జలమండలి ఎదుట నిరసన



శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

నమస్తే శేర్లింగంపల్లి ప్రోగ్రాం లో భాగంగా 19వ రోజు చందానగర్ డివిజన్‌లో మంచినీటి సరఫరా సమస్యపై శేర్లింగంపల్లి ఇంచార్జ్ డాక్టర్ మాధవరెడ్డి జనసైనికులు వీరమని తో కలిసి జలమండలి కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. చందానగర్ డివిజన్‌లోని బిక్షపతి నగర్ ప్రాంతంలో గత రెండేళ్లుగా నీటి పైప్‌లైన్ పగిలిపోయి, మంచినీరు మురికి కాలువలో కలుస్తూ వృథా అవుతోంది. స్థానిక ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఈ సమస్య మరింత దిగజారింది.

ఈ సమస్యను 15 రోజుల క్రితం అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారు పట్టించుకోకపోవడంతో, సమస్య పరిష్కరించాలనే డిమాండ్‌తో నేడు జలమండలి కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం జలమండలి జీఎం నారాయణకి వినతిపత్రం అందజేశారు. జీఎం నారాయణ స్పందిస్తూ, "ఈ సమస్యను వారం రోజుల్లోగా పరిష్కరిస్తాం" అని హామీ ఇవ్వడంతో నిరసనను తాత్కాలికంగా విరమించారు. అదేవిధంగా, మంచినీ టిని వృథా చేసే వారి పై నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఉలిసి శ్రీని వాసరావు శేష వరపు నిరంజన్ కుమార్ చవిడిశెట్టి శ్రీనివాసరావు అడ్డాల ఏడుకొండలు అడ్డాల భూలోకరావు పంతాల శ్రీరంగ వెన్నెల సాయి కృష్ణారావు వేముల వీరభద్ర , వీర మహిళ నాగలక్ష్మి జన సైనికులు బిక్షపతి ఎంక్లేవ్ కాలనీవాసులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## రాహుల్‌గాంధీకి , ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

### బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు భేరీ రాంచందర్ యాదవ్



శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బి.సి. బిల్లు పాస్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కి, కాంగ్రెస్ యువ నాయకుడు పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ కి పాలాభిషేకం శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే క్యాండిడేట్ కాంగ్రెస్ ఇంచార్జ్ చేసిన పాలాభిషేకంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం. శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంజార్జ్ శ్రీ జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో చందానగర్
శేరి లింగంపల్లి చందానగర్లో రాహుల్ గాంధీ కి రేవంత్ రెడ్డి గారికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పలువురు బిసి 42 శాతం రిజర్వేషన్ ఎస్సీ ఎస్టీలకు న్యాయం జరిగునట్లు వర్గీకరణ రెండు బిల్లులు అసెంబ్లీలో పాస్ చేసినందు నా కాంగ్రెస్ పార్టీకి రాహుల్ గాంధీ కి రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రసంగించారు బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ గురించి అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి కేంద్రానికి పంపడమే కాకుండా, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ బీసీలకు అమలు పరుస్తామని రేవంత్ రెడ్డి నిండు సభ అసెంబ్లీలో ప్రకటించడం విశేషం అందుకుగాను కాంగ్రెస్ ప్రభుత్వానికి రాహుల్ గాంధీ కి రేవంత్ రెడ్డి కి మరియు కాంగ్రెస్ శ్రేణుల అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ అభినందన సభలో మాట్లాడడం జరిగింది.

ఈ పాలాభిషేకం కార్యక్రమంలో రఘు నందన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మహిళా మణులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ ముఖ్యంగా బీసీ నాయకులు బేరి రామచంద్ర యాదవ్ ఆర్కే సాయన్న ముదిరాజ్ పాల్గొన్నందుకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది . పది డివిజన్లో జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకాలు జరుగుతాయని ఆయన డిక్లేర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, అశోక్ గౌడ్, మోహన్ గౌడ్, సురేష్ గౌడ్, యాదయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహిపాల్ యాదవ్, రాజేష్ యాదవ్, కిట్టు యాదవ్, నరసింహ గౌడ్, ముఖ్యంగా జగదీశ్వర్ గౌడ్ తో పాటు రఘునందన్ రెడ్డి నరసింహ యాదవ్ హైటెక్ సిటీ కృష్ణ యాదవ్ గౌడ్ బీసీ అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షుడు సాయన్న ముదిరాజ్ మహిళలు, పెద్దలు ,కాంగ్రెస్ శ్రేణులు అనేకమంది పాల్గొని చందా నగర్‌లో జరిగిన అంబేద్కర్ విగ్రహం సాక్షిగాఈ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్



తాండూరు/ నీలగిరి వార్త అధికార ప్రతినిధి:

ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ వైద్య అధికారులను ఆదేశించారు. బుధవారం తాండూర్ మండలం జింగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని ఇన్ పేషెంట్, లాబరేటరీ, మందుల నిల్వ గదితో పాటు ఔట్ పేషెంట్, తదితర రిజిస్టర్ల ను పరిశీలించారు. ఈ సందర్భంగా భవన పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రి మరమ్మత్తు పనులను పూర్తి చేయాలనీ, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో అవసరాలకు అనుగుణంగా లైట్లు, ఫ్యాన్లు సమకూర్చాలని తెలిపారు. ఆసుపత్రిలో నిర్వహిస్తున్న వివిధ పరీక్షలు, అందిస్తున్న వైద్య సేవలు, . ఆసుపత్రిలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. అనంతరం బి సి బాయ్స్ హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేశారు.... హాస్టల్ లో మరమ్మత్తు పనులు పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులకు ఆదేశించారు.. అదేవిదంగా విద్యార్థుల కు ఎస్ ఎస్ సి పరీక్షల పై పలు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ వెంట అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ అద్భుతం

### - బిఆర్ఎస్ పార్టీ వారికి కంటి మీద కునుకు లేకుండా చేసిన ఈ బడ్జెట్..

### -కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర రావు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



₹3,04,965 కోట్ల వ్యయంతో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం పాటిస్తూ, ప్రజలకు ఆర్థిక స్థైర్యాన్నిస్తూ, ఇతర రాష్ట్రాల కు స్ఫూర్తి దాయకంగా ఉంది అని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర రావు అన్నారు.
తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో కెల్లా ఇది అత్యున్నతమైన బడ్జెట్ అని ఆయన అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తెలంగాణ శాసన సభలో ఈ రోజు ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధికి సూచికగా ఉంటూ న భూతో న భవిష్యత్ గా ఉందనీ, ఇంత అత్యుత్తమమైన బడ్జెట్ ప్రవేశపెట్టడం వలన బిఆర్ఎస్ పార్టీ వారికి కంటిమీద కునుకు లేకుండా పోయిందని రాజేశ్వర రావు అన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం సునిశిత దృష్టితో పలుమార్లు క్షుణ్ణంగా అధ్యయనం చేసి, ఆలోచించి, ఈ బడ్జెట్‌లో అతిముఖ్యమైన రంగాలవారికి మునుపెన్నడూ లేనివిధంగా షెడ్యూల్డ్ కులాల సంక్షేమానికి, పంచాయతీరాజ్ %ఒ% గ్రామీణ అభివృద్ధికి, వ్యవసాయం, నీటిపారుదల రంగాలకు, ఎలక్ట్రిసిటీ %ఒ% సాంప్రదాయ %ఒ% ఇతర ఇంధనాలకు,, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమానికి, ఆరోగ్య రంగానికి, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి, రోడ్లు %ఒ% భవనాల అభివృద్ధికి, పౌర సరఫరాలకు, మైనార్టీ సంక్షేమం కోసమే కాకుండా ఇంకా అనేక రంగాలకు సమృద్ధిగా తగిన నిధులు కేటాయించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఆయన తెలియజేశారు.
మొత్తానికి ఈ బడ్జెట్ ను పరిశీలిస్తే తెలంగాణ ప్రజల అభివృద్ధి సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి, సమతుల్య పురోగతిని ఈ బడ్జెట్ నిర్ధారిస్తుంది అని తెలిపారు. ఈ ప్రణాళికల అమలు ద్వారా రాష్ట్రం అన్ని రంగాలలో మరింత ఎదగడానికి సహాయపడుతుంది అని చకిలం రాజేశ్వర రావు అన్నారు.

## ప్రజలను దగా చేసే బడ్జెట్

### తులం బంగారం ప్రస్తావన లేదు..? ఎప్పుడు ఇస్తారు..? ఎలా ఇస్తారు..?

### ఉద్యోగాలు ఇచ్చింది కేసీఆర్, చెప్పుకునేది కాంగ్రెస్

### కేసీఆర్ పాలనలోనే స్వర్ణయుగం

### భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి

శేరిలింగంపల్లి. నీలగిరి వార్త




కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బడ్జెట్ పేద ప్రజల కష్టాలను తీర్చేదిగా లేదన్నారు. కేవలం ఢిల్లీకి మూటలు పంపేలా ఉందని మండిపడ్డారు. ఆకాశం నుంచి పాతాళానికి బడ్జెట్ పోతుందన్నారు. పరిపాలన చేతకాని ప్రభుత్వమని విమర్శించారు. రాష్ట్రాన్ని ఆగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ లో ఆరు గ్యారంటీలు గోవిందా అని, హామీలకు పాతర వేశారని చెప్పారు. మహిళలు, వృద్ధులకు ఇచ్చిన హామీల పైన బడ్జెట్ లో ప్రస్తావించలేకపోవడం తీవ్ర అన్యాయం అన్నారు. తుల బంగారంకు దిక్కు, దివానా లేదన్నారు. స్కూటీలు ఇస్తామని చెప్పారని, బడ్జెట్లో కేటాయించకుండా ఎలా ఇస్తారని నిలదీశారు. చేనేత కార్మికులకు 300 కోట్లు కేటాయిస్తూ అన్యాయం చేశారని చెప్పారు. ఆటో కార్మికులను ఆదుకుంటామని ప్రకటనలు చేసిన సర్కార్, బడ్జెట్ లో దాని గురించి ప్రస్తా వనే లేద న్నారు. యాదవులకు ఇచ్చిన హామీలకు నిధు లను కేటా యించకపో వడం కరెక్ట్ కాదన్నారు. దళి తులను మరో సారి దగా చేశారని మండి వ డ్డా రు. నిరుద్యోగులకు ఈ బడ్జెట్ లో నిధులు కేటాయించలేదని మండి వ డ్డా రు. నిరుద్యోగ భృతి గురించి ఒక్క మాట లేదని చెప్పారు. ఉద్యోగాలు ఇచ్చింది కెసిఆర్ అయితే కేవలం అపాయింట్ లెటర్లు ఇచ్చింది కాంగ్రెస్ అని, కానీ తామే ఇచ్చి న ట్ల్లు గా గొప్పలు చెప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా భరోసా గురించి ప్రస్తావిం చలేదని మండిపడ్డారు. గురుకుల పాఠశాలలో పిల్లలు చనిపోతే పట్టించుకోలేదని, అలాంటి ప్రభుత్వం రాష్ట్రంలో ఉండటం దురదృష్టకరమని చెప్పారు. ట్రిలియన్ డాలర్ లో ఎన్ని సున్నాలు ఉంటాయో తెలియని నేతలు రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని, వారి పాలనలో ట్రిలియన్ డాలర్లకు తీసుకువెళ్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రజల కష్టాలను తీర్చేది కాదని అన్నారు. కేసీఆర్ పాలనలోనే స్వర్ణయుగం సాగిందని, ప్రజల సమస్యలను తీర్చడంతో పాటు సరైన సంక్షేమాన్ని అందించారని రవీందర్ యాదవ్ కొనియాడారు.

## టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ని కలిసిన హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్

### మేమంతా అండగా ఉంటామని భరోసా కల్పించిన అధ్యక్షులు



ఎల్బీనగర్ నీలగిరి వార్త (మార్చి 19):

హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ బుధవారం ఆదివాసి గిరిజన కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్‌తో కలిసి టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కలిశారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి .. తనపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వివరించారు. తనకు జరిగిన అవమానంపై పార్టీ పరంగా అండగా నిలబడాలని కోరారు. స్పందించిన మహేష్ కుమార్ గౌడ్.. సుధీర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఇప్పటికే పార్టీ సీరియస్ గా ఉందని, సీఎం గారు కూడా ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారని వివరించారు. పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని సూచించారు. బెల్లయ్య నాయక్ కూడా మాట్లాడుతూ.. గిరిజన మహిళను ఇలా అవమానించడం దారుణమని పేర్కొన్నారు. ఈ సమస్యపై మీరు ఒంటరి అని అనుకోవద్దుని, మేమంతా అండగా ఉంటామని పేర్కొన్నారు. సీఎం గారు ఘటన విషయం మీకు అండగా ఉన్నారని భరోసా కల్పించారు.
ఏఐసిసి సెక్రెటరీ చల్లా వంశీచందర్ రెడ్డి , ఎమ్మెల్సీ కె శంకర్ నాయక్ ని, సాంస్కృతిక సారధి చైర్పర్సన్ వెన్నెల గద్దర్ ని కూడా కలిశారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్ , కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, కుట్ల నర్సింహా యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ ,నేలపాటి రామారావు, గణేష్ నాయక్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జానకిరామ్, ఓరుగంటి నరేష్, తొకటి కిరణ్, మహిళా నాయకురాలు పుష్పలీల, లతా గౌడ్, గౌరీ, అనసూయ తదితరులు ఉన్నారు.

## బడ్జెట్లో అన్ని వర్గాలను మోసం చేసిండ్రు



### కొప్పుల సైదిరెడ్డి మాజీ జెడ్పిటిసి, బిఆర్ఎస్ హుజూర్ నగర్ నియోజకవర్గ నాయకులు

నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల హామీలకు ఆరు గ్యారెంటీలకు పేదల సంక్షేమానికి పాతరేసేలా రాష్ట్ర బడ్జెట్ ఉందని మాజీ జెడ్పిటిసి బిఆర్ఎస్ హుజూర్ నగర్ నియోజకవర్గ నాయకులు కొప్పుల సైదిరెడ్డి ఎద్దేవ చేశారు మండలంలోని కరక్కాయల గూడెం గ్రామంలో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో కొప్పుల సైదిరెడ్డి మాట్లాడుతూ అంకెల గారడీతో కొత్త సీసాలో పాత సారల మోసపూరితంగా అన్ని వర్గాలకు అన్యాయం చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్ ఉందన్నారు బడ్జెట్లో ఎక్కడ ఎన్నికల సందర్భంగా మహిళకు ఇస్తానన్న 2500 రూపాయలు కానీ రుణమాఫీ కానీ కల్యాణ లక్ష్మి పథకానికి తులం బంగారం కానీ ఆటో కార్మికులకు ఇస్తానన్న 12000 కానీ వ్యవసాయ కూలీలకు ఇస్తానన్న 12 వేల రూపాయల కాని అంబేద్కర్ అభయహస్తం రాజీవ్ యువ వికాసం కోసం కానీ వృద్ధులకు వికలాంగులకు ఇస్తున్న ఆసరా పెన్షన్ల పెంపు కోసం కానీ ఎటువంటి నిధులు కేటాయింపు జరగలేదన్నారు విద్యకు పాక్షికంగా నిధులు కేటాయించి విశ్వవిద్యాలయాలను గాలికి వదిలేసారన్నారు బడ్జెట్లో కులవృత్తుల ప్రోత్సాహ ప్రస్తావన కానీ నిరుద్యోగులకు ఇస్తానన్న రెండు లక్షల ఉద్యోగాల ప్రస్తావన కానీ లేదన్నారు ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు తోపాటు బడ్జెట్లో అన్ని శాఖల ఉద్యోగులను ప్రభుత్వం మోసం చేసిందన్నారు గ్రామాల్లో ఇప్పటికే రుణమాఫీ జరగక రైతు భరోసా అమలు కాకా రైతులు వేసిన పంటలకు సాగునీరు అందక దిక్కు తోచని స్థితిలో 480 మందికి పైగా రైతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు ప్రభుత్వ అవగాహన రాహిత్యంతో రాష్ట్రానికి రావలసిన ఆదాయంలో 70000 వేల కోట్ల ఆదాయాన్ని కోల్పోవాల్సి వచ్చిందన్నారు 10 సంవత్సరాల కెసిఆర్ పరిపాలనలో అన్ని రంగాల్లో ప్రగతి పదంలో ముందుకుపోయిన రాష్ట్రం నేడు రేవంత్ పాలనలో ఆత్మహత్యల తెలంగాణగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కీత జయమ్మ దనమూర్తి మాజీ మాజీ వైస్ ఎంపీపీ మల్లెపల్లి వీరబాబు మండల రైతు సంఘం అధ్యక్షులు చింతకుంట్ల శ్రీనివాస్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కీత కృష్ణమోహన్ మండల యూత్ అధ్యక్షులు వీరమల్ల సుందరయ్య తదితరు పాల్గొన్నారు.

## ఘనంగా పదవ తరగతి వీడ్కోలు కార్యక్రమం




శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

19/03/2025 న గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పదవ తరగతి పరీక్షల సందర్భంగా ప్రతి సంవత్సరం లాగానే విద్యార్థులకు కొమిరిశెట్టి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో లో ఎగ్జామ్ పాడ్, పెన్, పెన్సిల్, జియోమెట్రీ బాక్స్, స్కేల్ లను గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అదజేశారు . ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ రాజశేఖర్ రెడ్డి ,ఎ ఎస్ ఐ ఎండీ రహీం , గాలి నరహరి , రాం భూపాల్ రెడ్డ్, సయ్యద్ అహ్మద్, జ్యోత్స్న, వీణమ్మ, వేంకటేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## మందకృష్ణ మాదిగ పోరాటం మాదిగ అమరుల త్యాగఫలం వర్గీకరణ విజయం



కూకట్ పల్లి మార్చి19 నీలగిరి వార్త

ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ అంబేద్కర్ సెంటర్ లో వర్గీకరణ విజయం మాదిగ అమరులకు అంకితం అని 30 సంవత్సరాల మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఈ వర్గీకరణ విజయం అని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ అన్నారు. ఈరోజు నీరుకుళ్ళ అంబేద్కర్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేయడం చేశారు. అలాగే మాదిగ ఉద్యమ అమరులకు పాలాభిషేకం చేశారు. అలాగే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు హర్షం స్వామి కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు హర్షం అశోక్ మాజీ సర్పంచ్ హర్షం బలరాం మాజీ ఎంపిటిసి హర్షం వరుణ్ గాంధీ కాంగ్రెస్ నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి హర్షం చంద్రమౌళి హర్షం కుమారస్వామి అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ రాజుకర్ మాజీ సర్పంచ్ ఉడత సంగీత మహేందర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ ఉడుత రాజేందర్ ఎమ్మార్పీ ఎస్ జిల్లా నాయకులు హర్షం సుధాకర్ హర్షం రాజు లెక్చరర్ హర్షం శ్రీనివాస్ కాంగ్రెస్ నీరుకుళ్ళ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం రాజు పొనుగోటి సత్యనారాయణ సూరం రాధా ఆర్శం బిక్షపతి ఎన్నాపు రెడ్డి నాగరాజు హర్షం రమేష్ హర్షం పోశయ్య ఆర్షం రాజు కీత రాజు పసుల దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి క్షీరాభిషేకం

### అభివృద్ధికి మారు పేరు సీఎం రేవంత్ రెడ్డి..



కూకట్ పల్లి మార్చి 19 నీలగిరి వార్త

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల, జన గణన సర్వే అనుగుణంగా బీసీలకు 42% వాట విద్యా, ఉపాధి, రాజకీయ అవకాశాలు కనిపిస్తూ, ఎస్సీ వర్గీకరణ ఈ రెండింటిని అసెంబ్లీలో బిల్లు ఆమోదింప చేసినందుకు పరకాల శాసనసభ సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేయడం జరిగింది. సందర్భంగా మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో కని విని ఎరగని రీతిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంవత్సరాల వర్గీకరణ ఆకాంక్షను మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశంలోనే అత్యధికంగా సంక్షేమ పథకాలను ప్రజలకు ఇస్తూ ప్రజల సంక్షేమమే తన సంక్షేమంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడికుడా మండల ప్రధాన కార్యదర్శి డా మహల్ రావు నడికుడా మండల సమన్వయ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అధ్యక్షులు, మహిళా కమిటి సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## మృతురాలు కుటుంబానికి ఆర్ సి గౌడ్ ఆర్థిక సహాయం



**తాండూరు /నిలగిరి వార్త ప్రతినిధి :** అకాల మృతి చెందిన మృతురాలు కుటుంబానికి బిఆర్ ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు ఆర్ సి గౌడ్ ఆర్థిక సహాయం అందజేశారు. తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన బండ్గర్ మంగమ్మ అకాలంగా మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న తాండూర్ మండల బీ.ఆర్.ఎస్ పార్టీ బీ.సి సెల్ అధ్యక్షుడు ఆర్.సి గౌడ్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మంగమ్మ అంత్యక్రియలకు ఆర్థిక సహాయంగా 5000/- రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్కాపూర్ గ్రామ పెద్దలు పటేల్ మహేందర్ రెడ్డి, జెట్టూర్ అంజిలప్ప, కాశప్ప , యువ నాయకులు, ఆర్.సీ గౌడ్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న జిల్లా కలెక్టర్

### ఘన స్వాగతం పలికిన చైర్మన్, అర్చకులు ఆలయ సిబ్బంది



నీలగిరి వార్త, హుజూర్ నగర్

బుధవారం మధ్యాహ్నం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహా క్షేత్రం లోని శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారిని మధ్యాహ్నం సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ కుటుంబ సభ్యులతో దర్శనం చేసుకున్నారు. దేవాలయ చైర్మన్, ఆలయ కార్య నిర్వహణ అధికారి జిల్లా కలెక్టర్,వారి కుటుంబ సభ్యులకు ఘనస్వాగతం పలికారు.స్వామి వారి దర్శనం అనంతరం వేదమంత్రాలతో దేవాలయ అర్చకులు ఆశీర్వచనం చేసి,శేష వస్త్రాలు ఇచ్చి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ పూజారులు అద్దేపల్లి ఫణిభూషణ మంగాచార్యులు, పద్మనాభాచార్యులు దేవాలయం యొక్క విశిష్టత,చరిత్రను ఆలయంలో జరిగే పండుగలను, పూజలను,దేవాలయం యొక్క విశిష్టతను,కలెక్టర్ కుటుంబ సభ్యులకు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణానది ఒడ్డున శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం చాలా బాగుందని,ఆహ్లాద వాతావరణంలో కుటుంబ సమేతంగా తన తల్లిదండ్రులతో కలిసి దర్శించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెన్నూరు విజయ్ కుమార్,మట్టపల్లి రావు,ఆర్డీవో శ్రీనివాసులు,హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చరమందరాజు,ఆలయ కార్యనిర్వహణాధికారి నవీన్,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హింగ్లా మాత ఆలయ నిర్మాణానికి విరాళం ప్రకటించిన వడిత్య రమేష్ నాయక్



నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:

కొండమల్లేపల్లి మండల పరిధిలోని కోర్రతండా గ్రామపంచాయతీలో కొలువు తీరుతున్న హింగ్లమాత ఆలయ నిర్మాణానికి తన వంతు కృషిగా రెండు లక్షల తొమ్మిది రూపాయలు విరాళంగా టిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడిత్య రమేష్ నాయక్ ప్రకటించారు. ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ హింగ్ల మాత కరుణ కటాక్షాలు దేవరకొండ నియోజకవర్గం ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఇంగ్లాండ్ మాత చాలా శక్తివంతమైన దేవత అని మన నల్గొండ జిల్లాలో ఎక్కడ లేని విధంగా కోర్ర తండాలో హింగ్లా మాత గుడి నిర్మించడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు వడిత్య రమేష్ నాయక్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుడి భావోజి ఖంద్య నాయక్, గోపాల్ నాయక్, పూజారులు లక్కీరాం, తులసీరామ్, తండా పెద్దలు కొమ్యా, ఛత్రియ, నామ, మొత్య, తానేష, నాను, శంకర్, హాతిరం, గోరియ, తండా మాజీ సర్పంచ్ లచ్చిరామ్, యువజన కాంగ్రెస్ నాయకులు కొర్ర నాగరాజు నాయక్,మరియు యువ నాయకులు చైతన్య నాయక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

### -పత్రికా ప్రతినిధులకు వ్యాపార విద్యాసంస్థల అధిపతులకు సబ్బండ వర్గాల ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.



మద్దిరాల నీలగిరి వార్త మార్చి 20

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో బాలాజీ శాఖ కార్యక్రమం నిర్వహించడం జరిగింది మండల కేంద్రం మద్దిరాలలో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును బోధించిన సందర్భంగా బుధవారం మద్దిరాల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎమ్మార్పీఎస్ మద్దిరాల మండల ఇన్చార్జి కొడిశాల లింగయ్య మాదిగ ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఫోటోకి పాలాభిషేకం ఉదయించారు ఈ సందర్భంగా తుంగతుర్తి ఇన్చార్జి పై బాలయ్య మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ద్వారా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలు అలుపెరుగని పోరాటం చేసి భారతదేశ సుప్రీంకోర్టు ద్వారా దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఎస్సీ వర్గీకరణను సాధించినందుకు మందకృష్ణ మాదిగ ఫోటోకు పాలాభిషేకం చేయడం అన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు బరపటి ఉపేందర్ రాంపాక వెంకన్న కొడిశాల పాపయ్య రాంపాక బాబు నాగెల్లి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నర్సింహులగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ




మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మార్చి 19

మునగాల: మండలపరిధిలోని నరసింహులగూడెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. అనురాధ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్తులో క్రమశిక్షణ కలిగిన విద్యార్థులుగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాలఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాల హత్య కేసును త్వరలో ఛేదిస్తాం

### మల్టీ జోన్ 2 ఐజిపి సత్యనారాయణ



నీలగిరి వార్త, సూర్యాపేట:-

నూతనకల్ మండలం మిర్యాల గ్రామంలో ఇటీవల హత్యకు గురైన మాజీ సర్పంచ్ చక్రయ్య గౌడ్ హత్య కేసును త్వరలో చేదిస్తామని, దోషులు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని మల్టీజోన్ 2 ఐజిపి సత్యనారాయణ చెప్పారు. నూతనకల్ మండలం మిర్యాల గ్రామంలో హత్యకు గురైన మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య కుటుంబంతో ఐజి సత్యనారాయణ, ఎస్పీ నరసింహులు బుధవారం మాట్లాడారు. గ్రామంలో పరిస్థితులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఐజి సత్యనారాయణ మాట్లాడుతూ మిర్యాల గ్రామం మాజీ సర్పంచ్ హత్యలో సొంత బంధువుల హస్తం ఉన్నట్లు గుర్తించామని అన్నారు.హత్యలో సొంత అల్లుళ్ళే ప్రాధాన పాత్ర పోషించారనీ, ఈ కేసును సీరియస్ గా తీసుకున్నాం అని ఇంకా పూర్తిస్థాయిలో విచారణ కొనసాగుతుందని వివరించారు. హత్యలో పాత్ర ఉన్న ఏ ఒక్కరిని వదిలిపెట్టం అని స్పష్టం చేశారు. ఇప్పటికే తొమ్మిది మంది అనుమానితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నామని వెల్లడించారు. జిల్లా ఎస్పీ నరసింహ పర్యవేక్షణలో ఐదు ప్రత్యేక టీములను ఏర్పాటు చేసామని తెలిపారు. కేసుని త్వరలోనే చేదిస్తామని స్పష్టం చేశారు. అనుమానితులు అక్రమ భూ సెటిల్మెంట్లు చేస్తునట్లు గుర్తిం చామనని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. హత్య విషయంలో అజాగ్రత్తగా ఉన్న అధికారులకు మెమోలు జారీ చేస్తామని, రానున్న స్థానిక ఎన్నికల నేపథ్యంలో సున్నితమైన గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చూస్తున్నట్లు ఐ జి సత్యనారాయణ వివ రించారు. ఐజి తో పాటు సూర్యాపేట జిల్లా ఎస్పీ కే. నరసింహ, అడిషనల్ ఎస్పీ మేక నాగేశ్వరరావు, డిఎస్పి జి. రవి, సిఐలు, ఎస్సైలు ఉన్నారు.

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగకి మాదిగ జాతి రుణపడి ఉంటుంది



నీలగిరి వార్త, సూర్యాపేట:-

స్థానిక డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం కొత్త బస్టాండ్ వద్ద ఎమ్మార్ పీస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో మహా జననేత వర్గీకరణ సాధకుడు 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట యోధుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం, బాణసంచా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు యాతాకుల రాజన్న మాదిగ, మరియు ఎమ్మార్ పిఎస్ జిల్లా అధ్యక్షుడు చింత వినయ్ బాబు మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం గత 30 సంవత్సరాలుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేసి వర్గీకరణ సాధించారని అన్నారు. తెలంగాణ అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును ఆమోదింప చేయడం గర్వించ దగ్గదని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వర్గీకరణ సాధకుడు మందకృష్ణ మాదిగ ఉద్యమ ఫలితంగానే జాతికి ఫలాలు అందాయని ఫలాలు అందుతున్నాయని అంత గొప్ప మహోన్నతమైన నాయకుడు మందకృష్ణ మాదిగ అని , ఆయనకు మాదిగ జాతి పక్షాన పాదాభివందనాలు తెలియజేస్తూ జాతీ యావత్ మందకృష్ణ మాదిగ అన్నకు రుణపడి ఉందని కొనియాడారు. అదే విధంగా గత 30 ఏళ్లుగా జాతి ఉద్యమానికి సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు వ్యాపారవేత్తలకు రాజకీయ నాయకులకు మానవతావాదులకు మాదిగ దండోరా పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుద్దేటి ఎల్లయ్య మాదిగ, చింతలపాటి చిన్న శ్రీరాములు. మాదిగ, ఎర్ర వీరస్వామి మాదిగ.బొజ్జ సైదులు మాదిగ. ములకలపల్లి రవి మాదిగ. కౌన్సిలర్ వల్దాస్ జానీమాదిగ. గంట బిక్షపతి మాదిగ, మల్లేష్ మాదిగ. కనుకుంట్ల వెంకన్న మాదిగ. సిరిపంగి లింగస్వామి మాదిగ. చెరుకుపల్లి సతీష్ మాదిగ కిరణ్ మాదిగ,బొజ్జ వెంకన్న మాదిగ. మేడి కృష్ణ మాదిగ. కొంగల సతీష్ మాదిగ తాటిపాముల నవీన్ మాదిగ, ములుగురి సునీల్ మాదిగ. దైద శీను మాదిగ. పరిదల సామయ్య నాగయ్య మాదిగ, వల్దాస్ నాగేందర్ బాబు మాదిగ, పంతం లింగన్న, మిర్యాల చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పోస్టర్ ఆవిష్కరణ



నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎస్.ఎఫ్.ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ ) సంఘాల ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న షహిద్ భగత్ సింగ్ స్మరక యువజన ఉత్సవాల పోస్టర్ ను కొండమల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి గారు ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం కొండమల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి గారు మాట్లాడుతూ విద్యార్థులు, యువత డ్రగ్స్, గంజాయి లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలునిచ్చారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలన కోసం కృషి చేయడం ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అన్నారు. నేటి యువత లో కొద్దిమంది చెడు వ్యసనాలకు అలవాటుపడి వారి జీవితలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. దేశంకోసం ప్రాణర్పణ చేసిన భగత్ సింగ్ స్ఫూర్తి తో యువజన ఉత్సవాలను నిర్వహించడం ఎస్.ఎఫ్.ఐ, డి.వై.ఎఫ్.ఐ సంఘాలు సే నో టూ డ్రగ్స్ నినాదంతో క్యాంపెయిన్ నిర్వహిస్తుండటం అభినందనీయం అన్నారు. సామ్రాజ్యవాదులు, బ్రిటిష్ తెల్లదొరలు భారత దేశ ఖనిజాలు, సంపదను దోపిడి చేస్తుంటే దానికి వ్యతిరేకంగా మొదటి సారిగా పోరాడిన వ్యక్తులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ముఖ్యంగా భారత దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్ 23 సంవత్సరంలోనే తన ప్రాణాలను దేశం కోసం త్యాగం చేశారు. ఇప్పుడున్న పరిస్థితులను చూస్తే, ఆయన రాసిన మత ఘర్షణలు వాటి నివారణ, అంటరానితనం అనే వ్యాసాలలో దేశ ప్రజలు ఎలా మెలగాలో వివరించారు. భగత్ సింగ్ అతను జైలు నుండి, పంజాబ్ విద్యార్థి మహాసభలకు పంపిన సందేశం, దేశం పట్ల రాజకీయాల పట్ల ఎలా ప్రవర్తించాలో రాశారు. కాబట్టి విద్యార్థి లోకమంతా భగత్ సింగ్ స్ఫూర్తి తీసుకుని చదవాలని పిలుపునిచ్చారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం దేశంలో ప్రతి జిల్లాలో భగత్ సింగ్ విగ్రహాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో దేవరకొండ డివిజన్ ఎస్ ఎఫ్ ఐ మరియు డి వై ఎఫ్ ఐ నాయకులు, ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జెల్లెల ఇద్ది రాములు, బుడిగ వెంకటేష్, పొట్ల రాకేష్, దున్న రవి, రామావత్ రాజేష్, ఉప్పల గణేష్, నెతనియల్ తదితరులు పాల్గొన్నారు.

## 30 సంవత్సరాల కృషి ఫలించింది జయహో మందకృష్ణ మాదిగ



మునగాల ప్రతినిధి (పాత కోట్ల నాగరాజు) నీలగిరివార్త:

మునగాల:ఎస్సీవర్గీకరణ బిల్లు అసెంబ్లీలో మంగళవారం చట్టం చేసినసందర్భంగా బుధవారం మునగాల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ %డ%ఎం.ఎస్. పి.మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ,లంజపల్లి శ్రీనుమాదిగ,ల ఆధ్వర్యంలో డప్పుకులతో ర్యాలీ నిర్వహించి, అనంతరం గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగలి గారి చిత్రపటానికి పాలాభిషేకం మాదిగ అమరవీరులకుఘనంగా నివాళులుఅర్పిస్తూ, టపాకాయలు పేల్చి స్వీట్లు పంచడం జరిగింది. ఈ సందర్భంగా వర్గీకరణచట్టం అసెంబ్లీలోఆమోదించబడిన సందర్భంగా సంబరాలు చేసుకున్న అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా, ఎం.ఎస్.పి. జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ,లు మాట్లాడుతూ, మాదిగల మండే గుండె చప్పుడు గౌరవ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి ఆధ్వర్యంలో ఉమ్మడిరాష్ట్రంలో గడచిన 30 సంవత్సరాలుగా ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నారని ఇట్టి పోరాటంలో ఎన్నో అవమానాలు ఎన్నో ఆటుపోట్లు ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొని గమ్యాన్ని ముద్దాడని అంతేకాకుండా, ఈఉద్యమంలో అమరులు అయినా మాదిగ అమరవీరులకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలఅధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ,ఎం.ఎస్.పి. మండలఅధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ,మండలఉపాధ్యక్షులు గద్దల అశోక్ మాదిగ, మాజీ మండలఉపాధ్యక్షులుములుగూరి వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ రేపాల గ్రామశాఖఅధ్యక్షులు మెరుగు వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ సీతానగరం గ్రామశాఖ అధ్యక్షులు పుల్లూరి వెంకటేశ్వర్లు,కలకోవ గ్రామ శాఖ ఎమ్మార్పీఎస్ కోశాధికారి పాతకోట్ల విక్రమ్,చిర్రా వివేక్, మెరుగు శ్రీను, డప్పుకు మాస్టర్ ఎస్ నాగేష్, వెంకన్న, లక్ష్మి, రాజ్యం, నాగలక్ష్మి, లక్ష్మయ్య, సాయికుమార్, మునేష్, గోపి, తదితరులుపాల్గొన్నారు.

## కామ్రేడ్ మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి ఘనంగా నివాళులు



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మార్చి 19

మునగాల:వీరతెలంగాణ సాయుద రైతాంగా పోరాటయోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి సందర్భంగా మునగాల మండల కేంద్రంలో సుందరయ్య స్మారక భవనము నందు సిపిఎం పార్టీ జిల్లాకమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, చందా చంద్రయ్య,ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు.

బుధవారం మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి సభ చందా చంద్రయ్య అధ్యక్షతన జరిగినది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ, కామ్రేడ్ మల్లు స్వరాజ్యం నిజం రాజు రాచరిక పాలన, దొరల భూస్వాముల వెట్టి చాకిరి వ్యతిరేకంగా మట్టి మనసుల గుండె చప్పుడై సమ సమాజం కోసం సాయుద పోరు సమరమై దొరల పెత్తందారు విధానాన్ని నేలా కూల్చిన మహా వీర వనిత మల్లు స్వరాజ్యం అని అన్నారు. నేటి యువతకు ఆమె జీవితం ఆదర్శప్రాయం నేటి పాలకుల ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా యువత పనిచేయాల్సిన అవసరంఉన్నది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండలకమిటీసభ్యులు బి కృష్ణారెడ్డి,ఎస్ పిచ్చయ్య, డి ఉపేందర్, జి మల్లారెడ్డి,ఎన్ సైదులు,బి సుందరయ్య, ఎస్ నాగరాజు, కె ఈదయ్య, తదితరులుపాల్గొన్నారు.

## మల్లు స్వరాజ్యం మహానేత



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్.:

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం గొప్ప పోరాట నేత అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో స్వరాజ్యం మూడవ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ నాటిసాయుధ పోరాటంలో 11 సంవత్సరాలకే భూమి,భుక్తి,విముక్తి కోసం ఉన్నత కుటుంబంలో పుట్టి భూస్వామ పేదల పక్షాన అడవిలోకి వెళ్లిన నేత అన్నారు. నడుసారా ఉద్యమానికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు.వారి ఆశయాలు సాధించేందుకు ప్రతి కార్యకర్త ఈసందర్భంగా ప్రతిజ్ఞ బోనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డిజిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం,మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, శీలం శ్రీను,తంగెళ్ల వెంకట చంద్ర, తుమ్మకొమ్మ యెనా,తురక వీరయ్య,చిన్నం వీరమల్లు,రేపాకుల మురళి, శీలం వెంకన్న,ఎలక సోమయ్యగౌడ్,నక్కనబోయిన సాంబయ్య,ముసిని శంభయ్యా పంగా వెంకటి,దుగ్గి వేణు, చింతకాయల మల్లయ్య,ఇంటి తిరుపయ్య,ఉపతల గోవిందు, దుగ్గి నవీన్ బత్తిని అక్కమ్మ,గుండు పాపమా తురక ముట్టమ్మ,బుద్ధి ప్రియాంక, దుగ్గి రేణుక శీలం సావిత్రి, ఝాన్సీ,గోనెల వెంకటమ్మ, చింతకాయల గురవమ్మ,పంగా లక్ష్మి,చింతకాయల లక్ష్మీనరసమ్మ, శీలం సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



నీలగిరివార్త ,కొండమల్లేపల్లి:

మిరాకిల్ వర్కర్స్ పాస్టర్స్ ఫెలోషిప్ కొండమల్లేపల్లి వారి ఆధ్వర్యంలో ఈనెల 24న స్థానిక సాగర్ రోడ్డులో గల వ్యవసాయ మార్కెట్ యార్డు నందు నిర్వహిస్తున్న ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సంస్థ దేవరకొండ డివిజన్ అధ్యక్షులు కోనేరు ప్రభు ప్రసాద్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం డివిజన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు సమాజ సేవలో స్వచ్ఛందంగా పాల్గొనాలని సూచించారు. ఈ సమావేశంలో ఎమినేంట్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు ఎస్ డి జాన్, మిరాకిల్ గౌరవాధ్యక్షులు ఎండి టైటాన్స్, సభ్యులు ఆదాము, జకరయ్య, గోపాలకృష్ణ, యదిద్య, దయాపతి, శాలెంరాజు, కొండమల్లేపల్లి మండలాధ్యక్షులు ఎలీషా, దేవకుమార్, ప్రసాద్, హవిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి

### ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మార్చి 19

మునగాల:విద్యార్థులకుమెరుగైన విద్యనుఅందించాలని ఎంఈఓ పిడతల. వెంకటేశ్వర్లు అన్నారు.తాడువాయి తండలో ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సంఖ్య పెరగాలంటే విద్యా బోధనలో మార్పురావాలన్నారు. మధ్యాహ్న భోజన నిర్వహణలో తగు జాగ్రత్తలు వహించాలన్నారు. హాజరు పట్టీలను పరిశీలించారు, విద్యార్థులు చదువుతున్న తీరును ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. వారు రాస్తున్న నోటు పుస్తకాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నెమ్మాది.ఉపేందర్ అమరగాని. సరిత పాల్గొన్నారు.

## మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మార్చి 19

మునగాల:తెలంగాణసాయుధ పోరాటయోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి సందర్భంగా మునగాల మండలం నరసింహులగూడెం గ్రామంలో మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేస్తూ నివాళులర్పిస్తున్న సిపిఎం పార్టీ జిల్లాకమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం భారత దేశానికి సమాజ మార్పులలో మహిళల హక్కుల పరిరక్షణలో అగ్రగామిగానిలిచిన మన మల్లు స్వరాజ్యం సమాజానికి చేసిన సేవలకు అందరి మనసుల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారు చిన్నతనంలోనే ఆమెకు సమాజసేవ పట్ల నిబద్ధత ఏర్పడింది పేదల హక్కులు కాపాడటమే కాకుండా మహిళలపై జరుగుతున్న అన్యాయాలను అంతం వారు చేసిన ఉద్యమాలు నిర్వహించిన పోరాటాలు యువత కోసం చేసిన కార్యాలు మన అందరికీ మార్గదర్శకంగా నిలిచాయి ఈ కార్యక్రమంలో సాయమ్మ ,రేణుకా , నాగమ్మ , మణెమ్మ , సునీత, పలువురు మహిళలు పాల్గొన్నారు.


# 'డబుల్ బెడ్రూం'లలో మండల జర్నలిస్టులకు ప్రాధాన్యం

## కలెక్టరేట్ మీసేవ కేంద్రం ద్వారా అప్లికేషన్స్ :

## అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో మార్చి 19,

జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో నిర్మించి ఖాళీగా ఉన్న డబుల్ బెడ్రూంలను ఆయా మండలాల్లోని జర్నలిస్టులకు కేటాయించాల్సిందిగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) చేసిన విజ్ఞప్తికి జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సానుకూలంగా స్పందించారు. మంచి సూచన చేశారంటూ ఫెడరేషన్ నేతలను అభినందించారు. కొణిజర్ల మండలం తనికెళ్ల ఉన్నత పాఠశాల సందర్శనకు బుధవారం వెళ్లిన కలెక్టర్ ను టీడబ్ల్యూజేఎఫ్ నేతలు కలిసి వినతిపత్రం అందజేశారు. మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు అందరు కూడా పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన వారే కాబట్టి వారి ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని మేలు చేసే విధంగా చర్యలు తీసుకోగలరని కోరారు. మండలాల్లో ఇండ్ల స్థలాలు అందుబాటులో ఉంటే వాటిని కేటాయించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో అందుబాటులో ఉన్న డబుల్ బెడ్రూంలను జర్నలిస్టులకు కేటాయించాలని విజ్ఞప్తి చేయడంతో కలెక్టర్ స్పందించారు. చాలా మంచి సూచన.. కచ్చితంగా ఈ



దిశగా ఆలోచన చేస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లా కొండల్ రావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, స్వేచ్ఛ సాగర్, సుభాన్, రవి, శరత్ తదితరులు ఉన్నారు.

**నేటి నుంచి జర్నలిస్టుల కోసం రేషన్ కార్డుల డ్రైవ్**

టీడబ్ల్యూజేఎఫ్ నేతల విజ్ఞప్తి మేరకు గురువారం నుంచి జర్నలిస్టుల రేషన్ కార్డుల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పిన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. కలెక్టరేట్ లో బుధవారం తనను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలతో అదనపు కలెక్టర్ మాట్లాడారు. కలెక్టర్ ఐడీవోసీ (కలెక్టరేట్) మీసేవ కేంద్రం ద్వారా జర్నలిస్టులు గురు, శుక్ర, శనివారాల్లో అప్లికేషన్ చేసుకుంటే వెంటనే ఆ దరఖాస్తులను పరిశీలించి రేషన్ కార్డు ఇచ్చేందుకు చర్యలు చేపడుతామన్నారు. ఆన్ లైన్ అయిన వెంటనే తహశీల్దారు, డీఎస్ వో జాప్యం లేకుండా అప్రూవ్ చేసేలా చూస్తామన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారు తిరిగి అప్లికేషన్ చేయాల్సిన అవసరం లేదని సూచించారు. మీ సేవ కేంద్రాల అక్ నాలెడ్జ్మెంట్ తీసుకు వస్తే వెంటనే రేషన్ కార్డు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. చేర్పులు, మార్పుల వంటివి ఉంటే కూడా అప్లికేషన్ చేసుకోవచ్చని సంబంధిత చర్యలనూ వెంటనే చేపడుతామని హామీ ఇచ్చారు. అదనపు కలెక్టర్ ను కలిసిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లా కొండల్ రావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, సీవీఆర్ శ్రీనివాస్, వెగినాటి మాధవరావు, కూరాకుల గోపీ, మానుకొండ రవికిరణ్, స్వేచ్ఛ సాగర్, సుభాన్, మధుసూదన్, పీటీఐ నాగేశ్వరరావు, ఉపేందర్, అర్షద్, కిరణ్, గణేష్, రవి, శరత్ తదితరులు ఉన్నారు.

# మహా ప్రస్థానం...మహాద్భుతం...

## జిల్లా కలెక్టర్, కమిషనర్లకు మంత్రి తుమ్మల ఆదేశం



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో మార్చి 19

మనిషి మరణించిన తర్వాత చివరి మజిలీ మహా "ప్రస్థానం" మహా అద్భుతంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు అధికారుల ఆదేశించారు. బుధవారం హైదరాబాదులో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వైకుంఠధామాల నిర్మాణాలపై సమక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఖమ్మం సత్తుపల్లిలల్లో మోడల్ వైకుంఠ దామాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్, ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ అగస్త్య, సత్తుపల్లి కమిషనర్ నరసింహా ఆదేశించారు. మనిషి పుట్టుకతో పాటు చివరి మజిలీ సైతం సక్రమంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం తలంచిందని మంత్రి పేర్కొన్నారు. ఖమ్మం ఖమ్మం సత్తుపల్లి కేంద్రాలలో వైకుంఠధామాలను అద్భుతంగా నిర్మాణం చేసి రాష్ట్రానికి రోల్ మోడల్ గా నిలపాలన్నారు. ఈ మేరకు కన్సల్టెన్సీ కంపెనీ ప్రతినిధులు మోడల్ వైకుంఠధామాల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. వాటిని పరిశీలించిన మంత్రి తుమ్మల సూర్యపేట నల్గొండలో వైకుంఠధామాలను మోడల్గా తీసుకొని ఆ ప్రకారం నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఎలాంటి సమస్య లేకుండా భూ కేటాయింపు, నిధులు విడుదల చేసేలా కలెక్టర్ ను ఆదేశించారు. మోడల్ వైకుంఠధామాలతో అన్ని మతాలకు సమ ప్రాధాన్యంతో అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. వైకుంఠధామాలలో ఇలాంటి సౌకర్యాలు లేకుండా పచ్చదనం పరిశుభ్రత ఉట్టిపడేలా అత్యాధునిక హంగులతో భూలోక స్వర్గాలను తలపించేలా నిర్మాణం చేపట్టాలన్నారు. అందంగా రూపుదిద్దాలని మంత్రి తుమ్మల కన్సల్టెన్సీలను ఆదేశించారు.

# బాలల సదనం ఆధునీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరోమార్చి -19:

మన పిల్లలకు స్వంత ఇంటిని ఆధునీకరణ చేస్తున్నామనే మంచి మనస్సుతో అధికారులు నాణ్యతతో పనులు పూర్తి చేసి బాలల సదనం సుందరీకరణ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్, నగరంలోని బాల సదనం భవనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాల సదనంలో చేపట్టాల్సిన మరమ్మత్తు పనులు, పిల్లలకు ఆహ్లాదం కోసం కల్పించాల్సిన ఆట పరికరాలు, గ్రీనరీ, వాల్ పెయింట్, అదనపు వసతుల ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, బాలల సదనంలోని స్థలంలో ఉన్న పగిలిన బండలను తొలగించి భూమి చదును చేయాలని, అక్కడ పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే దిశగా ఉయ్యాల, జారుడు బండ, సీసా గేమ్స్, షటిల్ కోర్ట్ వంటి వివిధ ఆటలు అడుకునే సౌకర్యాలు ఏర్పాటు చేస్తూ మంచి ప్లే ఏరియా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.బాలల సదనంలో మొక్కలను నాటి గ్రీనరీ పెంపొందించాలని, ఉన్న పెద్ద చెట్లను అలాగే వుంచి వాటితో మంచి నీడ ఉన్నందున చిన్న, చిన్న ఓపెన్ జిమ్ పరికరాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాలల్లో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి విష్ణు వందన, రఘునాథపాలెం మండల తహసీల్దార్ జి. విలసన్స్, బాల సదనం సూపరింటెండెంట్ వరలక్ష్మి, అధికారులు, ఉన్నారు.

# వేగవంతంగా కమర్షియల్ ట్రేడ్ వసూలు చేయండి

## బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వేగవంతంగా కమర్షియల్ ట్రేడ్ వసూలు చేయాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. బుధవారం కమర్షియల్ ట్రేడ్ పన్ను వసూళ్ల పై ప్రజారోగ్య విభాగ ఉన్నతాధికారులు డిప్యూటీ కమిషనర్ లతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కమర్షియల్ ట్రేడ్ వసూళ్ల ను వేగవంతం చేయడానికి సానిటరీ ఇన్స్పెక్టర్లు, రెవెన్యూ అధికారులు జవాన్లతో బృందాలు ఏర్పాటు చేసి కాజీపేట సర్కిల్ కు 7 బృందాలు కాశిబుగ్గ సర్కిల్ కు 7 బృందాలను కేటాయించి ప్రతి రోజు పెద్ద మొత్తం లో బకాయిలు ఉన్న కమర్షియల్ షాపుపై ప్రత్యేక దృష్టి సారించి ట్రేడ్ వసూళ్లు జరిపేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని ఆస్తి పన్నుల వసూళ్లలో గడువు లోగా లక్ష్యాన్ని చేరుకోవాలని లేకుంటే చర్యలు తప్పవని కమిషనర్ అన్నారు.ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి రవీందర్ ఎంహెచ్ఓ డా. రాజేష్ ఐటి మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయం

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలం పట్టణ విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి రేపు అనగా తేదీ 20.03.2025 సాయంత్రం4:00 గంటల నుండి 6:00 గంటల వరకు ఎటపాక 132కేవీ సబ్ స్టేషన్ లో సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా కొత్తగా లోడ్ చేంజ్ చేయడానికి మరియు లైన్ మరమ్మత్తుల కోసం 2గంటలపాటు విద్యుత్ అంతరాయం కలుగుతుంది అదే సమయంలో భద్రాచలం సబ్ స్టేషన్ లో కూడా మెయింటనన్స్ చేస్తున్నాము కావున ఈ ముందస్తు సమాచారాన్ని స్వీకరించి ఒక 2 గంటల పాటుసప్లై వచ్చేవరకు మాకు సహకరించగలరు అని ప్రార్థన

ఇట్లు

విద్యుత్ శాఖ భద్రాచలం...

# అన్ని వర్గాల ప్రజలను మరోసారి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను అసెంబ్లీలో బుధవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ నిండు శాసనసభ సాక్షిగా ప్రభుత్వం పచ్చి అబద్ధాలు చెప్పి మరోసారి రాష్ట్ర ప్రజలను మోసం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక మధ్యంతర, రెండు వార్షిక బడ్జెట్లను ప్రవేశపెట్టింది. ఇది అంకెల గారడీ తప్ప,ఈ బడ్జెట్ వల్ల ప్రజలకు కొత్తగా ఒరిగిందేమీ లేదు.రాష్ట్ర ప్రభుత్వం రానున్న ఆర్థిక సంవత్సరానికి గాను మూడు కోట్ల నాలుగు వేల 965 కోట్ల 3,04,965 రూపాయల భారీ బడ్జెట్ ను ప్రతిపాదించిందని మహాత్మా జ్యోతిరావు పూలే పేరుతో 20వేల కోట్ల రూపాయల సబ్ ప్లాన్ కోసం బీసీలు గొంతెత్తి డిమాండ్ చేస్తే,అది పక్కన పెట్టి...11,405 కోట్లు మాత్రమే కేటాయించారునేతన్నల సంక్షేమం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం పట్టింపు లేదని తేలిపోయింది,ఈ బడ్జెట్ లో కేవలం 371 కోట్లు మాత్రమే ప్రతిపాదించారు. దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం అభివృద్ధిని ఈ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందనీ కేసీఆర్ 10ఏండ్లలో కొత్త జిల్లాలు, రెవిన్యూ డివిజన్లు, మండలాలు, లంబాడీ తండాలను గ్రామ పంచాయతీ లుగా ఏర్పాటు చేసి ప్రజలకు సుపరిపాలన అందించారు కేసీఆర్ హయాంలో ఆకుపచ్చగా కళకళలాడిన తెలంగాణను



కాంగ్రెస్ పాలకులు ఎండబెట్టి చోద్యం చూస్తున్నరు బీఆర్ఎస్ పాలనలో మిషన్ భగీరథ ద్వారా ప్రజలందరికి శుద్ధి చేసిన తాగునీరు ఉచితంగా అందితే మహిళామణులు నీళ్ల కోసం బిందెలు పట్టుకుని క్యూ కట్టే దుస్థితి తలెత్తింది ఈ ఇందరమ్మ రాజ్యంలో నీళ్లు లేక పంట పొలాలు,హరితహారం మొక్కలు ఎండిపోయాయి

పదవీ విరమణ చేసిన ఉద్యోగులు పింఛన్లు చేతికి రాక, పారిశుద్ధ్య, మధ్యాహ్న భోజన కార్మికులు, అంగన్వాడీ, ఆశావర్కర్లు నెలల తరబడి జీతాలు అందక గోస పడ్తున్నరు చాలీచాలని జీతాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టుల సంక్షేమానికి ఈ బడ్జెట్ లో రూపాయి కూడా కేటాయించలేదు మొత్తంగా ఈ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజల ఆశలు,ఆకాంక్షలపై నీళ్లు చల్లింది.

# యువత గంజాయి డ్రగ్స్ గుట్కా, ఆన్లైన్ మోసాల, బారిన పడవద్దని కార్యక్రమం



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

బుధవారం జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ %ఖూా% గారి, ఆదేశాల మేరకు మధ్యాహ్నం 11:30 గంటల నుండి 12:45 గంటల వరకు హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని లష్కర్ బజార్ %దీ వంు% కాలేజ్ లో హన్మకొండ %ూ ×% సతీష్ గారు మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్, గుట్క, ఆన్ లైన్, మోసాలు, బారిన పడవద్దని, అలాగే చదువు యొక్క ప్రాముఖ్యత,గుడ్ టచ్, బ్యాడ్ టచ్, గురించి మరియు రోడ్డు ప్రమాదాలు,డయల్100,షీ టీమ్స్, ఈవ్ టీజింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్, తల్లితండ్రులు చెప్పిన విధంగా నడుచుకోవాలని వివరంగ తెలియపరుస్తు, సైబర్ మోసాల బారిన పడవద్దని, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి తెలిపినారు.ఈ కార్యక్రమానికి హన్మకొండ ,%దీ వంు% కాలేజ్ ప్రిన్సిపాల్ అబ్దుల్ రహే , బూర విద్యాసాగర్ , విజయలక్ష్మి , కాలేజ్ అధ్యాపక బృందం, %ూూా×% సర్వేశం గారు, బ్లూ కోట్ కానిస్టేబుల్ ఆఫీసర్స్, ఆఫీసర్స్,కళాబృందం ఇంచార్జి ఉమెన్ %ూూా×% నాగమణి , సభ్యులు,%ఎజం% విలియమ్, వెంకటేశ్వర్లు,రత్నయ్య %ూజ% పూల్ సింగ్,%ఎస్త్రం%, శ్రీనివాస్,విక్రమ్ రాజు, చిరంజీవి,మరియు కాలేజ్ స్టూడెంట్స్ మరియు ఇతరులు, మొత్తం 180 మంది పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బీసీ బిల్లు అసెంబ్లీలో ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతలు

## టిపిసిసి ఎస్సి సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థలు పట్టణ మరియు గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలలో వెనుకబడిన తరగతుల (బీసీలు) కు 42% రిజర్వేషన్లకు మార్గం సుగమం చేస్తూ తెలంగాణ అసెంబ్లీ సోమవారం రెండు ముఖ్యమైన బిల్లులను ఆమోదించింది, అలాగే ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోద ముద్ర వేసిందని ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో బుధవారం టిపిసిసి ఎస్సి సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్ ముఖ్య కార్యకర్తల రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞత సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో అశోక్ మాట్లాడుతూ ఎస్సీల తమ ప్రభుత్వం అన్ని దశల్లో, అన్ని విధాలా అండగా నిలుస్తుందని అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని అశోక్ అన్నారు బాబూ జగ్జీవన్‌రామ్‌కు కేంద్రంలో వివిధ శాఖల బాధ్యతలు అప్పగించి గౌరవించింది. దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వ్యక్తి దామోదరం సంజీవయ్యను సీఎంగా చేసింది కాంగ్రెస్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరిగింది. దశాబ్దాలుగా సాగిన పోరాటంలో ఎందరో ప్రాణత్యాగాలు చేశారు. 2004లో ఉషా మెహ్రా కమిషన్ వేసి సమస్య పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రయత్నించింది. ఇన్నాళ్లకు మన రాష్ట్ర సీఎం గా ఉ



ండగానే ఈ సమస్య పరిష్కారమవడం సంతోషకరం అని అశోక్ తెలిపారు కాబోయే దేశ ప్రధాని రాహుల్ గాంధీ సోనియా గాంధీ ప్రియాంక గాంధీకి ఏఐసీసీ అధ్యక్షుడిగా మల్లికార్జున్ ఖర్గేతో సహా దళిత నాయకులకు అలానే సిఎం రేవంత్ కి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం కు రాష్ట్ర అసెంబ్లీ మంత్రి మండలికి మన నియోజకవర్గ ఎమ్మెల్యేలకు అసెంబ్లీలో బిసి బిల్లు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం తెలిపినందుకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం రాజు, గ్రామ మాజీ ఎంపీటీసీ అర్షం వరుణ్ గాంధీ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ,అర్షం కుమార్ (అన్నదాత) మేడ రామస్వామి అర్షం పరమయ్య, గ్రామ ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ మీద కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



యావత్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించిన రాష్ట్ర రెండో బడ్జెట్ . సీఎం రేవంతన్న, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఈ రోజు ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి తగిన మేరకు కేటాయింపులు చేయడం హర్షణీయం. డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ సమ్మిళిత వృద్ధిని ప్రతిబింబింబిస్తుందని భావిస్తున్న.ఒక వైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమాన్ని సముతుల్యత చేస్తూ... రాష్ట్ర బడ్జెట్ దిశానిర్దేశం చేసేలా ఉంది.రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా ఉందని ఉపాధి కల్పనకు ఊతం ఇస్తూ మహిళా సంక్షేమం, యువత, దళితులు, గిరిజనుల సంక్షేమానికి దిక్సూచీలా ఉంది.యావత్ తెలంగాణ సమాజంలో అన్ని వర్గాల ఆకాంక్షలకు అద్దం పట్టేలా బడ్జెట్‌ను భట్టి విక్రమార్క రూపొందించడం ప్రశంసనీయం.సవాళ్ళపై స్వారీ చేస్తూనే రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రాంత ప్రజల ఆర్థిక స్థిరత్వానికి బాటలు వేస్తుంది. అసెంబ్లీ బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్కకి. శాసన మండలిలో ప్రవేశపెట్టిన మంత్రి శ్రీధర్ బాబు గారికి అభినందనలు.

# కాళోజి నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం నూతన వైస్ ఛాన్సెలర్గా డాక్టర్ పీవీ నంద కుమార్ రెడ్డి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బుధవారంనాడుఅధికారికంగా తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్సిటీ ప్రతిష్టను పెంపొందించేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. అనంతరం వర్సిటీలోని పలు విభాగాలను పరిశీలించి యూనివర్సిటీ సిబ్బంది తో ముచ్చటించారు . నూతన వీసీ కి రిజిస్ట్రార్ డాక్టర్ సంధ్య, కంట్రోలర్ అఫ్ ఎక్సమినేషన్స్ డాక్టర్ మల్లేశ్వర్ ,జాయింట్ రిజిస్ట్రార్ డాక్టర్ రమేష్ , అడ్మిషన్ కమిటీ మెంబెర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ హేమంత్ కుమార్, ఫైనాన్స్ ఆఫీసర్ ఖాలిద్ ,సిబ్బంది అభినందనలు తెలిపారు.

# అనుమానస్పదంగా ఓ వ్యక్తి చెట్టుకు ఉరివేసుకొని మృతి



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

ముసలమడుగు బిర్జి సమీపంలో అనుమానస్పదంగా ఓ వ్యక్తి చెట్టుకు ఉరివేసుకొని మృతి... సమాచారం అందుకున్న బూర్గంపాడు ఎస్ఐ రాజేష్ సంఘటన స్థలానికి చేరుకున్నారు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ముసలమడుగు బిర్జి దగ్గర్లో గుర్తు తెలియని వ్యక్తి చెట్టుకు ఉరివేసుకొని మృతి.ఓ వ్యక్తి ఉరివేసుకొని మృతి చెందాడని సమాచారం అందుకున్న బూర్గంపాడు ఎస్ఐ రాజేష్ సంఘటన స్థలానికి చేరుకొని చెట్టుకు ఉరి వేసుకున్న వ్యక్తిని స్థానికుల సహాయంతో ట్రాక్టర్ సహాయంతో కిందికి దించి భద్రాచలం ప్రభుత్వ హాస్పటల్ మార్చురీకి తరలించారు. మృతి చెందిన వ్యక్తి స్థానికుడా స్థానికేత్రుడా అని అక్కడున్న ముసలమడుగు గ్రామం స్థానికుల దగ్గర వివరణ తీసుకొని దర్యాప్తు చేపట్టిన బూర్గంపాడు ఎస్ఐ రాజేష్...మృతుడిని ఎవరైనా గుర్తు పడితే బూర్గంపాడు పోలీస్ వారికి సమాచారం ఇవ్వవలసిందిగా ఎస్ఐ రాజేష్ తెలిపారు సమాచారం ఇవ్వవలసిన ఫోన్ నెంబర్ 8712682055.

# బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



హనుమకొండ నీలగిరి వార్త.

హనుమకొండ జిల్లా భీమారం పలివేల్పుల రోడ్డులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డైనింగ్ హాల్, వాష్ ఏరియాను పరిశీలించారు. స్టోర్ రూమ్ లో భద్రపరిచిన కూరగాయలు, కోడిగుడ్లు, ఇతర ఆహార పదార్థాలను కలెక్టర్ పరిశీలించారు. డైనింగ్ హాల్లో భోజనం చేస్తున్న విద్యార్థినులతో పాటు తరగతి గదుల్లో ఉన్న విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. హాస్టల్ ప్రాంగణం పరిశుభ్రంగా ఉండే విధంగా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ సుభాషిణి ని కలెక్టర్ ఆదేశించారు. డైనింగ్ హాల్, వాష్ ఏరియా, కారిడార్ పరిసరాలు, కొన్ని ఆహార పదార్థాలు బాగా లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పరిశుభ్రత చర్యలు చేపట్టాలని హాస్టల్ ప్రిన్సిపల్ ను ఆదేశించారు. టాయిలెట్స్ మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# పశువులకు నీటి సమస్య లేకుండా చూడాలి

**స్పెషలాఫీసర్ తో మాట్లాడిన వెల్లుట్ల సంతోష్ కుమార్.**



నీలగిరి వార్త ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి:ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామంలో పశువుల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం లక్షలు నిధులు వెచ్చించి నిర్మించిన నీటితొట్టీ లు నిరుపయోగంగా మారాయి అని గ్రామస్తులు అంటున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్ వెల్లుట్ల గ్రామ నీటితొట్టిల ను పరిశీలించారు. పశువుల నీటి తొట్టె నిర్వహణ సక్రమంగా లేక శిథిలావస్థ తో పాటు చెత్త కుండీ నీ తలపిస్తున్నాయి. దీంతో వెల్లుట్ల గ్రామంలో పశువులను నీటి తొట్లల్లో నీరులేక నీటి కోసం చెరువులకో, లేక బోరుబావుల వద్దకో తీసుకొని వెళ్ళాల్సిన పరిస్థితున్నాయి. ప్రభుత్వం మూగ జీవాలకు తాగునీరు అందించేందుకు శిథిలావస్థలో వున్న నీటి తొట్టె లను శుభ్రం చేసి నీటినీ నింపి గ్రామ రైతుల పశువుల కు నీటిసౌకర్యం

కల్పించలని శిథిలావస్థకుచేరిన వాటిని నీటితొట్లలో పిచ్చిమొక్క లు, చెత్తచెదారంతో నిండి నిరుపయోగంగా ఉన్న వాటిని శుభ్రం చేయాలని అధికారులతో చారవాని లో మాట్లాడారు. వేసవికాలాన్ని దృష్టిలో పెట్టు కుని సంబంధిత అధికారులు తమ గ్రామాలలో శిథి లావస్థలో వున్న నీటి తొట్టెల ను వెంటనే బాగుచేయించాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు యమా రాజయ్య, ఓట్లమ్ సాయిలు , ప్రకాష్ ,కన్నెబోయిన బాపురాజు పాల్గొన్నారు..

# ఆపత్కాలంలో ఆపద్బాంధవుడు మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ



బాధిత కుటుంబానికి 5,000 రూపాయల ఆర్థిక సాయం

మానవత్వం చాటుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ.అనారోగ్య స్థితిలో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న బాధిత కుటుంబానికి భరోసగా 5,000 రూపాయల ఆర్థిక సాయం అందజేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ . ఎల్లారెడ్డి మండలంలోని జంగమయ్యపల్లి గ్రామానికి చెందిన గంపల కుమార్ అనారోగ్యంతో ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని నాగేశ్వరరావు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామ్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఆస్పత్రికి వెళ్లి గంపల కుమార్ నీ పరామర్శించారు.అనారోగ్య స్థితిలో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న విషయం అడిగి తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణఆపత్కాలంలో ఆపద్బాంధవుడుగా మానవతా దృక్పథంతో గంపల కుమార్ తన వంతుగా 5,000 రూపాయలు ఆర్థిక సాయంఅందజేసి, ధైర్యంగా ఉండాలని మనో ధైర్యం కల్పించారు..నంతరం ఆసుపత్రి సిబ్బందితో ఆరోగ్య విషయం అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని కోరడం జరిగింది. ఆయనతోపాటు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సామెల్, జంగమయ్యపల్లి పవన్ (ప్రవీణ్) తదితరులు ఉన్నారు...

# ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో అన్నదానం.

**త్రిశక్తి వనిత గ్రూప్ సహకారంతో ఆశ్రమానికి వాటర్ ప్యూరిఫైయర్ అందజేత**



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మార్చి 19

మునగాల:మండలపరిధిలోని ముకుందా పురం గ్రామం లో ఉన్న ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో. అనంతగిరి మండలం గోండ్రియాల గ్రామానికి చెందిన గంగూరి సంతోష్.తేజ దంపతుల కుమారుడు గుహాన్ను చౌదరి పుట్టినరోజుసందర్భంగా. ఆశ్రమంలో ఉన్న అనాథలకు వృద్ధులకు మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి కేక్ కట్ చేసి తదుపరి పండ్లు పంపిణీ చేశారు,ఈసందర్భంగా. దాత సంతోష్ మాట్లాడుతూ,మా బాబు పుట్టిన రోజు సందర్భంగా ఇలాఅనాథ వృద్ధుల మధ్యన పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం చాలాసంతోషంగా ఉందని.అలాగే గత 25 సంవత్సరాలుగా.ఆశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ సేవలుమరువలేనివి అని. ముఖ్యంగా.ఈఆశ్రమంవెలుగులోకి రావడానికి.సామాజిక ఉద్యమకారులుడాక్టర్ వేమూరి సత్యనారాయణ, కృషి అభినందనీయంఅని.ఇక్కడ జరిగే ప్రతి కార్యక్రమాన్ని. ప్రతి ఒక్కరికి తెలిసేలా. వార్తలు రాస్తూ. ఆశ్రమం అభివృద్ధి కి దోహద పడుతున్న. ఈ ప్రాంత. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల సహకారానికి. ధన్యవాదాలు అని.ఇలాప్రతి ఒక్కరు స్పందించి. ఈ ఆశ్రమానికి అండగా నిలిచి. ఆశ్రమ అభివృద్ధి కి సహకరించాలని అన్నారు. తదుపరి. సూర్యాపేట పట్టణానికి చెందిన. బోలగాని మల్లయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు బిక్షపతి ఉమ దంపతులు కమల హాస్పిటల్ వారు త్రిశక్తి వనితా గ్రూప్ సహకారంతో. ఆశ్రమానికి వాటర్ ప్యూరిఫైర్ బహుకరించారు. ఈకార్యక్రమంలో. సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ. ముత్తవరపు రమేష్ త్రిశక్తి గ్రూప్ అధ్యక్షురాలు పసుపర్తి జ్యోతి కృష్ణమూర్తి గుడుగుంట్ల విద్యాసాగర్ దంపతులు సీనియర్ సిటిజన్స్ నుంచి ఆరె రామకృష్ణరెడ్డి. ముస్కుల గోవిందరెడ్డి, ఆశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ, కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులుపాల్గొన్నారు.

# శ్రీనివాస రామానుజన్ ఒలింపియాడ్‌లో లిటిల్ స్కాలర్స్ విద్యార్థుల రాష్ట్ర స్థాయి ర్యాంకులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఒలింపియాడ్లో లిటిల్ స్కాలర్స్ హై స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరుచుతూ రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధించారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డ్స్ కార్యక్రమంలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా జీవన్‌లాల్ లవిదియా, కమిషనర్ ఆఫ్ ఐటీ, తెలంగాణ హాజరై, విజేతలకు అవార్డులను అందజేశారు.

రాష్ట్ర స్థాయిలో, జే. శ్రీఆన్ష్ రెడ్డి (గ్రేడ్ %×××%), టీ. ఉదితి (గ్రేడ్ %×ఎ%), సి. జయంతి (గ్రేడ్ %ఎ×××%), మరియు ఎన్. సాయి శ్రీజ (గ్రేడ్ %×ఆ%) అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి ప్రముఖ ర్యాంకులను సాధించారు.జిల్లా స్థాయిలో, జె. కృతికా రెడ్డి (గ్రేడ్ %ఎ%), వి. సమన్విత (గ్రేడ్ %ఎ×%), ఎం. సుశాంత్ (గ్రేడ్ %ఎ××%), మరియు నిత్య తులసి (గ్రేడ్ %ఎ×××%) మొదటి స్థానం సాధించగా, అనేక మంది విద్యార్థులు రెండో స్థానం




మరియు ప్రోత్సాహక బహుమతులను గెలుచుకున్నారు.ఈ అవార్డుల కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు, పాఠశాల ప్రిన్సిపాళ్లు, మరియు తల్లిదండ్రులు హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ ప్రతిభావంతుల విజయం విద్యార్థుల శ్రమకు, ఉపాధ్యాయుల మార్గదర్శనానికి అద్దం పడుతోంది.

# జిల్లా పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పి

**జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర, ఐపిఎస్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ప్రతి పోలీస్ స్టేషన్ (యస్ ఐ) ఎస్ హెచ్ ఓ లతో మాట్లాడి అక్కడ ఉన్న పరిస్తితులను తెలుసుకోవడం జరిగింది.

ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి, ప్రతి గ్రామానికి సంబంధించిన సమాచారం వెంటనే తెలుసుకొనుట కొరకు ప్రతీ గ్రామానికి ఒక పోలీసు అదికారి ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

రౌడీ మరియు అనుమానిత హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచి వారిని తరచుగా చెక్ చేస్తూ ఉండాలి.

ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో బ్యాంక్, ఎ టి యం, పెట్రోల్ బంక్, ప్రార్థన స్థలాల యందు సి.సి కెమెరాల ఏర్పాటు తప్పనిసరి.

రోడ్డు ప్రమాదాల నివరణకై అన్ని స్థాయిల అధికారులు దృష్టి సారించాలి

విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవు.

జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పోలీస్ అధికారులతో




సమావేశం నిర్వహించి ప్రతీ పోలీసు స్టేషన్ అధికారితో మాట్లాడి జిల్లాకు సంబందించిన పూర్తి విషయాలను అడిగి తెలుసుకున్నారు.

జిల్లాలో దొంగతనాలు, ఇతర రకాల నేరాలు జరగకుండా మరియు నేరాల నియంత్రణ కొరకు విజబుల్ పోలీసింగ్ పెంచాలని తెలియజేశారు. ఇ-పెట్టి కేసులపై ప్రత్యేక దృష్టి సారించి నేరాలు నియంత్రణ చేయాలని తెలిపారు.

ఈ సమావేశంలో చైతన్య రెడ్డి ఏఎస్పి కామారెడ్డి, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే.నరసింహారెడ్డి, డీఎస్పీలు శ్రీనివాస్ రావు, సత్యనారాయణ, స్పెషల్ బ్యాచ్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ మురళి, సీఐ లు మరియు ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

# మామిడి తోటల సంరక్షణ

**ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

వేసవిలో ఎండ తీవ్రత నుండి మామిడి పూత మరియు కాతను రక్షించుకొనుటకు చేయవలసిన పనులు.

ప్రతి మొక్కకు 6 నుండి 8 డ్రిప్పర్లతో రోజుకు 3 గంటలు బిందు నీటిపారుదల ఇవ్వాలి. ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున నేలలో తేమ సమతుల్యతను కాపాడుకోవడానికి ఉదయం 1.50 గంటలు మరియు సాయంత్రం 1.50 గంటలు నీటిపారుదల ఇవ్వాలి. డ్రిప్పర్లను చెట్టు కాండం నుండి 1.5 మీటర్ల దూరంలో ఉంచాలి. డ్రిప్పర్ యొక్క స్థానాన్ని క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. పండ్ల పెరుగుదలను వేగవంతం చేయడానికి 10 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న చెట్లకు 500 గ్రాముల యూరియా



మరియు 500 గ్రాముల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేయండి. త్రిప్స్ గమనించినట్లయితే లీటరు నీటికి ఫిప్రోనిల్ 2 మి.లీ. చల్లండి. మామిడి తోటకు ప్రతిరోజూ క్రమం తప్పకుండా నీటిపారుదల ఇవ్వడం వాతావరణ మార్పు ప్రభావాలను తగ్గించడానికి కీలకం. ఇది అత్యంత వాతావరణ ఉపశమన వ్యూహం. సాధారణంగా మామిడితోట వ్యాపారులు తక్కువ నీటిపారుదల లేదా ప్రత్యామ్నాయ రోజులలో ఇస్తే ఒత్తిడి మరియు పండ్లు రాలిపోతాయి.

# జిల్లాలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఉండేందుకు ప్రణాలికలు సిద్ధం

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

జిల్లాలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఉండేందుకు ప్రణాలికలు సిద్ధం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లో మిషన్ భగీరథ ఈఈ, జిల్లా పంచాయతీ అధికారి, ముఖ్య ప్రణాళిక అధికారులతో గ్రామాలలో తాగు నీటి సమస్యలపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామాలలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు, అవసరమైన పనులు చేపట్టాలని ఆదేశించారు. మిషన్ భగీరథ ఈఈ, జిల్లా పంచాయతీ అధికారి ల ప్రతిపాదనల మేరకు తొలి విడతలో జిల్లా వ్యాప్తంగా (125) గ్రామాల్లో రూ. 118.11 లక్షల అంచనాలతో పనులు చేపట్టుటకు గ్రామ పంచాయతీ నిధులు, కృషియాల్ బ్యాలెన్స్ ఫండ్ నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నిధులతో త్రాగునీటి వనరుల మరమ్మత్తులు, బోరు బావులు, పైప్ లైన్‌లు , మొదలగు పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇకముందు త్రాగునీటి ఇబ్బందులు ఏర్పడినచో అవసరమైన పనులకు



ప్రతిపాదనలు సమర్పించ వలసినదిగా మిషన్ భగీరథ ఈఈ, జిల్లా పంచాయతీ అధికారులను ఆదేశించడం జరిగినది. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ రమేష్, ముఖ్య ప్రణాళిక అధికారి రాజారాం, జిల్లా పంచాయతీ అధికారి మురళీ లు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసం ఉంటే అద్భుతాలు సాధిస్తారు



**జిల్లా కలెక్టర్ అశీష్ సాంగ్వాన్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

దివ్యాంగ విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో ఉంటే జీవితంలో అద్భుత ఫలితాలు సాధించవచ్చు అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పేర్కొన్నారు. సమగ్ర శిక్ష కామారెడ్డి జిల్లా మరియు భారతీయ దివ్యాంగుల పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి దివ్యాంగ విద్యార్థుల కు ఉపకరణాలు పంపిణీ శిబిరాన్ని బుధవారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ దివ్యాంగు లను వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు వెన్ను తట్టి ప్రోత్సహిస్తూ వాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని నింపాలన్నారు. ప్రభుత్వం దివ్యాంగులకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. 2014 లో ఒక దివ్యంగా విద్యార్థి సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో టాపర్ గా నిల్చిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జిల్లాలో గుర్తించబడిన 207 మంది దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేశారు. భవిత కేంద్రాలను సమర్థంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్నటువంటి సహిత విద్య కార్యకలాపాలను వివరించారు. ఈ సందర్భంగా దివ్యాంగ పిల్లలు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి .ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వీణ, జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, అలీమ్ కో ప్రతినిధులు, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయ కర్తలు నాగవేందర్,కృష్ణ చైతన్య, వేణుగోపాల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ పతి , ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ సహిత విద్య రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముగింపు దశకు చేరుకున్న వాకింగ్ ట్రాక్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్ మోహన్ ప్రత్యేక చొరవతో ఎల్లారెడ్డి పెద్ద చెరువు పైన నిర్మిస్తున్న వాకింగ్ ట్రాక్ సుమారు కిలోమీటర్ చాలా పొడవైన ట్రాకింగ్ నిర్మిస్తున్నారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆది నుంచి ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆదేశించడం జరిగింది. ఎమ్మెల్యే ఆదేశానుసారం ముగింపు దశకు వాకింగ్ ట్రాకింగ్ చేరుకుంది.


# ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ ను కలసిన సొసైటీ చైర్మన్లు..



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను బుధవారం సొసైటీ చైర్మన్లు పాలకవర్గం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి సొసైటీల ద్వారానే వరి ధాన్యం కొనుగోళ్లు జరపాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సంఘాల ద్వారా న్యాయం జరుగుతుందని అవినీతికి తావు లేకుండా వరి ధాన్యం కొనుగోలు జరిగాయని వరి ధాన్యం కొనుగోళ్లు 15 సంవత్సరాలుగా సహకార సంఘాలు కొనుగోలు చేస్తున్నయన్నారు. 2010 సంవత్సరంలో అప్పటి మంత్రి శ్రీధర్ బాబు ఎంపీ పొన్నం ప్రభాకర్లు ప్రత్యేక చొరవతో సహకార సంఘాల ద్వారానే కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేశారని అప్పటినుండి ఇప్పటివరకు సంఘాల ద్వారానే వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇతర ఇతర ఏజెన్సీ లతో వరి ధాన్యం కొనుగోలు చేయిస్తారని మా దృష్టికి వచ్చిందని ఏజెన్సీల ద్వారా వరి ధాన్యం కొనుగోలు జరపకుండా చూడాలన్నారు కార్యక్రమం లో వేములవాడ ప్యాక్స్ చైర్మన్ కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతి రెడ్డి వివిధ మండలాల చైర్మన్లు బండ నర్సయ్య కృష్ణ రెడ్డి భాస్కర్ గౌడ్ బండి దేవదాస్ సల్మాన్ రెడ్డి రేగులపాటి కృష్ణదేవ రావు రామ్మోహన్ రావు తిప్పని శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.....

# రాజన్న సేవలో ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి కాత్యాయని



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కాత్యాయని వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం అనంతరం అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు వారి వెంట ఆలయ ఇన్స్పెక్టర్ నరేందర్ జూనియర్ అసిస్టెంట్ సింహాచారి ఆలయ సిబ్బంది పూజారులు ఉన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుంది

**బిజెపి నాయకులు అగలు దీవిటి రాజేష్ కుమార్.**

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-



బిజెపి (ఎన్డీఏ కూటమి) ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని. ఎన్నో విప్లవాత్మక మార్పులకు ప్రస్తుత ఎన్డీఏ గవర్నమెంట్ శ్రీకారం చుట్టుతుందని అలాగే బిజెపి పార్టీలో ప్రతి కార్యకర్తకు ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని . అందుకే యువత బిజెపి పార్టీకి ఆకర్షితులవుతున్నారని బిజెపి యువ నాయకులు రాజేష్ కుమార్ తెలియజేయడం జరిగింది.